ఏజంట్లు కావలెను
బి అండ్ సి మిల్లు వస్త్రాలతో మేము ఉత్తమ మైన రెడిమేడ్ డ్రెస్సులు తయారు చేయుదుము స్త్రీలకు పిల్లలకు బ్లౌజ్ గుడ్డలు తయారు చేయుటలో మేము ప్రత్యేకత గలవారము ఎంబ్రాయిడరీ పనిచేసిన క్రేప్ బ్లౌజ్, ఛోలీ తువకలు, వీరణి పరదా మొదలగు ధరలకు మా వద్ద లభించును
జిల్లా ఏజంట్లు సబ్ ఏజెన్సీలు, ఆర్డర్లు బుక్కు చేయువారు ప్రతిచోట కావలెను
BIPIN DRESS MFG Co
41, East Avanimoola Street Madurai

ఆంధ్రపత్రిక

కె.వి.రంగారావు ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

The Andhra Patrika - Madras సంపుటం 44 సంచిక 24 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 26-4-1957 Reg No M 1118 6 పేజీలు 7 నయాపైసలు

హామీలు అమలు కాకపోతే బాధ్యత తెలంగాణా వారిదే



భారతీయ దళితజాతి సంఘం తెలంగాణా మహిళా శాఖ ఆధ్వర్యాన ఏర్పాటయిన అస్పృశ్యతానివారణ గోష్ఠి యీనెల 19 న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభం చేశారు శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీ కళావెంకట్రావు, శ్రీ పట్టాభిరామారావు, ఉపసభాపతి శ్రీ కొండాలక్ష్మణ్‌లను ఇందులో చూడవచ్చు

మంత్రి రంగారెడ్డి ప్రకటన

"వాగ్దానాలను పాటించాలనే ముఖ్యమంత్రి అభిమతం"

హైదరాబాదు, ఏప్రిల్ 25 ఉపముఖ్యమంత్రిపదవికి ప్రత్యేక హోదా, అధికారాలు లేవన్నమాట నిజమే, అయినా ఆ పదవి వద్దని ఎన్నడూ చెప్పలేదు, ఆ పదవికి నియామకం జరగకపోవడం తెలంగాణా కిచ్చిన హామీని భగ్నం చేసినట్లేనని అంతరంగిక శాఖామంత్రి శ్రీ కె వి రంగారెడ్డి నేడు విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

తెలంగాణాకిచ్చిన హామీల నన్నిటిని అమలుపరచాలి నిజంగా ఇవి ఆంధ్ర తెలంగాణా వాయకులమధ్య జరిగిన పెద్ద మనస్సుల ఒప్పందపు అంశాలు అని శ్రీ రంగారెడ్డి అన్నారు

(ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి ఒక ప్రాంతంవారయితే, ఉపముఖ్యమంత్రి రెండవ ప్రాంతంవారు కావాలి)

శ్రీ రంగారెడ్డి ఇంకా ఇలా అన్నారు

"రెండవ హామీ ప్రత్యేక తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసుకు సంబంధించినది ఇప్పటికీ నా అభిప్రాయం దీనికి అనుకూలంగానే వున్నది అయితే యీ విషయమై జరిగే నిర్ణయం అధికారవర్గం అభిమతానికి అనుగుణంగా వుండాలి

"ఉప ముఖ్యమంత్రి పదవి ప్రత్యేక కాంగ్రెసు సంఘంతో, సహా తెలంగాణా కు ఇచ్చిన అన్నిహామీలను అమలు జరిపించాలని శ్రీ నర్సింగరావు, శ్రీ కె వి నరసింగరావు, నాతో అన్నారు ఉపముఖ్యమంత్రి పదవి ప్రసక్తి ఇప్పుడు లేదుకదా అని నేనన్నాను! తత్కాలికంగా లేదుగాని ఎన్నికలైన తరువాత ఆపదవిని కల్పించడానికి ప్రయత్నించెయ్యాలని వారిద్దరు నాతో చెప్పారు"

పంత్‌కు ఉత్తరాలు వ్రాయడంలేదు

ఇతర హామీలగురించి యీ నెల 28 న నేను చెప్పినదానికిమించి ఇంకా చర్చించవలసిందేమీ లేదు కానీ యీ విషయమై నేనింకా కేంద్ర మంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్‌కో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నానని కొన్ని పత్రికల్లో ప్రచురించారు అది నిజంకాదు

ఈహామీలు అన్నీ ఒకటి తరువాత ఒకటి రద్దు అయ్యేట్లు నేను చూస్తున్నానని అనడం సరికాదు ఇవి తెలంగాణా ప్రజలకు సంబంధించినవి కనుక ఇవి అమలు జరగలసిందే అని నా అభిప్రాయం అందుకోసం నా చేతనైన సహాయం చేస్తాను. తెలంగాణా ప్రజల కోరికల ననుసరించి ఇవి పరిష్కారం కావాలి"

"శ్రీ నర్సింగరావు, శ్రీ కె వి నరసింగరావు అన్నమాటను బట్టి, వారు ఈ హామీలను నిర్లక్ష్యం చేస్తారని నేను అనుకోను ఈ విషయంలో వారు మొదటినుంచీ ముందడుగు వేశారు ఇందులో వారి బాధ్యతలు నా బాధ్యతల కంటే తక్కువైన వేమీ కావు

"ముఖ్యమంత్రి కూడా వాటిని పూర్తిగా అమలు జరపాలని వాంఛిస్తున్నారు మనకు ఈహామీ అయినా దక్కకపోతే, అందుకు ఇతరులను కాకుండా తెలంగాణా సోదరులే నిందించవలసి వుంటుంది అయితే యీ విషయంలో అధికారవర్గ విధానాన్నికూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి వారి విధానం తెలంగాణా కిచ్చిన హామీలకు వ్యతిరిక్తంగా కనపడటం లేదు ఒక్క ప్రదేశ్ కాంగ్రెసు సంఘం విషయంలోనే, ఒకరాష్ట్రంలో ఒకే కాంగ్రెసు సంఘం వుండాలని, అవసరమైతే ప్రాంతీయ సమితులను పెటుకోవాలని, అది కూడా ప్రదేశ్ కాంగ్రెసుసంఘమే నిర్ణయించాలనీ వారన్నారు

"కొందరు సబబైన యీ విషయాన్ని గురించి మాట్లాడిన దానికి, నాయకత్వ సమస్యతో ముడిపెడుతున్నారు మొన్న జరిగిన ఎన్నికలతో నాయకత్వ విషయంలో అందరికీ ఒకే అభిప్రాయముగా తేలిపోయింది వెనుకటి విభేదాలుకూడా సమసిపోయాయి ఇప్పుడు మనం చేయవలసింది సంతోషప్రదమైన ప్రస్తుత వాతావరణాన్ని సుస్థిరంచేసి మన హామీలు అమలు జరిగేట్లుగా చూడటమే. పార్టీ నాయకుడు కూడా ఇందుకు అనుకూలంగా వున్నారు కాబట్టి ఇంక సందేహించవలసిన అవసరం లేదు

"ముఖ్యమంత్రితో ఎన్నడూ నేను ఉపముఖ్యమంత్రి పదవి వద్దన్నానని చెప్పలేదు ఆ పదవికి ప్రత్యేకహోదా అధికారాలు లేవని ఆయన అన్నారు అంతమాత్రాన అది వద్దని అన్నానని ఎవరయినా అంటే అదితప్పు"

పాకిస్తాన్‌లో సమిష్టి నియోజకవర్గాలు

బిల్లుకు పార్లమెంటు ఆమోదం

కరాచీ ఏప్రిల్ 24 పశ్చిమ పాకిస్తాన్‌లో కూడా సమిష్టి నియోజకవర్గాలను ప్రవేశపెట్టే సవరణ బిల్లును పాకిస్తాన్ పార్లమెంటు ఆమోదించింది

ఆరు మాసాలక్రితం, ఢాకాలో ఆమోదింపబడిన నియోజకవర్గాల చట్టాన్ని (1956) యీ బిల్లు సవరిస్తున్నది దీనిప్రకారం పశ్చిమపాకిస్తాన్‌కు కూడా సమిష్టి నియోజకవర్గ విధానం వర్తిస్తుంది ఈ విధానం తూర్పు పాకిస్తాన్‌లో యిదివరకే అమల్లో ఉన్నది

తరవాత పార్లమెంటు, వోటర్ల జాబితాల బిల్లును ఆమోదించింది నియోజకవర్గాల నిర్ణయం ద్వారా జోన్ అంతిమత్వరలో ఎన్నికలు జరగటానికి యీబిల్లు అవకాశం కల్పిస్తుంది

చర్చ సమయంలో పాకిస్తాన్ నాయకుడు మియాన్ ఇఫ్తికరుద్దీన్ ప్రసంగిస్తూ హిందూస్తాన్‌నుంచి, పాకిస్తాన్‌ను పృథక్కరించటంలో కృతకృత్యులైన తరవాత పాకిస్తాన్‌లో మళ్ళీ మరొక హిందూస్తాన్ స్థాపనను కోరరాదనీ కాబట్టి ప్రత్యేక నియోజకవర్గాల విషయంలో పటుబట్టటం తగదనీ ముస్లింలీగ్ సభ్యులను హెచ్చరించారు

నాలుగవ ఉక్కు కర్మాగారం

బీహార్‌లో స్థాపనకు తాత్కాలిక నిర్ణయం

రాయపూర్, ఏప్రిల్ 24 దేశంలో నాలుగవ ఉక్కు కర్మాగారాన్ని, బీహార్‌లోని బొకారోలో నెలకొల్పాలని భారత ప్రభుత్వం తాత్కాలికంగా నిర్ణయించిందనీ, ఇందుకు అనుగుణంగా ఈ ప్రదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారనీ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి తెలిపారు

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో రు 15 కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న కొలిమి, వచ్చే జూను మొదటివారానికి పూర్తి అవుతుందని రాయపూర్‌లో శ్రీ కృష్ణమాచారి తెలిపారు ఈ ఉక్కు కర్మాగారాన్నీ, నూతన నగర నిర్మాణ పథకాన్నీ ఈయన పరిశీలించారు.

మద్రాసు రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం అవసరం

మదరాసు, ఏప్రిల్ 25 : ఇనుము వర్తకుల సంఘం వార్షిక సమావేశం నిన్న సాయంత్రం కౌన్సిల్ హాలులో జరిగింది సంఘ అధ్యక్షుడు శ్రీ వియం పి. ముత్తుస్వామి అధ్యక్షోపన్యాసం చేస్తూ, కావలసినంత ముడి ఇనుము వున్నందున దక్షిణాదిన ఒక ఉక్కు కర్మాగారమును స్థాపించటం ఇదవసరం అని చెప్పారు

ఇనుము వర్తకులకు పరపతి సౌకర్యాలు కలుగచేయటానికి ఆర్థిక సహాయ సంస్థను కూడా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు వర్తకులందరికీ సమానంగా ఇనుము కోటాలు లభించే విధానం చూడాలని శ్రీ ముత్తుస్వామి అన్నారు

అనుభవం కలిగేవరకు ప్రభుత్వ వాణిజ్యసంస్థ వ్యాపారంలో దిగటం మంచిదికాదని చెప్పారు

దిగుమతులను తేలికలో గిరాకీవున్న వస్తువులకు పరిమితం చేయాలనీ పలహా సంఘంద్వారా పంపిణీ జరగాలనీ, ఉక్కు సలహాసంఘంలో వ్యాపారస్తులకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలనీ శ్రీ ముత్తుస్వామి కోరారు

హైదరాబాదు పురపాలక ఉద్యోగుల కరువుభత్యం

రు 6 పెంచుతారని నగర అధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు ఏప్రిల్ 24 : ప్రభుత్వం పెంచిన రు 6 కరవుభత్యం నగర పాలక సంఘం ఉద్యోగులకు కూడా ఇస్తారనీ ఉద్యోగుల సంఘమును గుర్తించే విషయాన్ని ఈసారి నగర పాలక సంఘ సమావేశంలో నిర్ణయిస్తారనీ ఉద్యోగుల రాయబార వర్గానికి హైదరాబాదు నగరాధ్యక్షుడు కమిషనర్ హామీ ఇచ్చారు

హైదరాబాదు నగరపాలక సంఘ ఉద్యోగులు పదిహేనువేలమంది ఇవాళ ఈరోజుతో నగరపాలకసంఘ కార్యాలయం చేరారు.

అక్కడ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఇత్తుణ్ణ నాయకుడు, కార్యదర్శి శ్రీ అమరనాథ్ ఇర్మన్ మరో ముగ్గురు కార్మికులతో కలిసి నగరాధ్యక్షుని, కమిషనర్ ను కలుసుకొని, ప్రభుత్వం ప్రకటించినట్లు అదనంగా మంజూరుచేసిన రు 6 కరవుభత్యమును ఈసారి జీతాలతోపాటు ఇవ్వవలసిందని కోరుతూ విజ్ఞప్తిని అందజేశారు.

ప్రభుత్వం ప్రకటించివున్నందున, ఈ మొత్తం ఇవ్వకతప్పదని నగరాధ్యక్షుడు, కమిషనరు అభిప్రాయపడుతూ జూన్ నెల జీతాలతో కాకపోయినా వారం రోజులో అనుబంధం బిల్లు చేసి చెల్లిస్తారని శ్రీ సత్యనారాయణరెడ్డి అన్నారు

తమ సంఘాన్ని గుర్తించాలనికూడా ఉద్యోగులు కోరారు

కార్మిక ఉపసంఘం ఉద్యోగుల సంఘాన్ని గుర్తించాలని సిఫార్సుచేసిందనీ క్రిందటిసారి సమావేశంలో వ్యవధిలేక ఆ విషయాన్ని పరిశీలించలేదనీ, ఈసారి సమావేశంలో నిర్ణయం చేస్తామనీ నగరాధ్యక్షుడు కమిషనరు కార్మిక కార్యకర్తలకు తెలిపారు.

అంతకుముందు కార్మికులంతా అన్ జాల్‌గంజ్ వద్ద పథ జరిపారు ఆంధ్రప్రదేశ్ కార్మిక కాంగ్రెసుఅధ్యక్షుడు షుజాం హెచ్‌పిద్దీన్, శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ, వస్తువుల ధరలు పెరిగినందున మంజూరీలను పెంచాలని కోరారు.

గ్రామాభివృద్ధికి ప్రజలవిరాళాలు

జాతీయవిస్తరణ కార్యక్రమ నివేదిక

హైదరాబాదు, ఏప్రిల్ 25 భీబ్రవరిలో రాష్ట్రంలోని అన్ని జాతీయ విస్తరణ ప్రాంతాలలో ప్రజలుఇచ్చిన విరాళాలు, ప్రభుత్వ పుర్చులను గురించి, ప్రణాళికాభివృద్ధిశాఖ సెలవరి నివేదికవివరాలను ప్రభుత్వం ప్రకటించింది ప్రజలవిరాళాలు రు 2105, పొదుపుచేసిన మొత్తం రు 16682

దేవరకొండ గ్రామస్థులు 16 పెంట్ల భూమి నిచ్చారు. అందులో ఒకపూజా మందిరం నిర్మిస్తారు పిల్లలఆటస్థలం, పార్కుకోసం 88 పెంట్లుఇచ్చారు

ఈ ఆదర్శకేంద్రాలలో ప్రభుత్వఖర్చు రు 76504 మూడుశతుకుణిలివిరాలనుపడిపోయి 122 మందికి శిక్షణఇచ్చారు

ఈఆదర్శకేంద్రాలు ఇవి దేవరకొండ, నందవరం, పెద్దతుంబళం, మూచర్ల, తలుపుల, కోసిగి

వ్యవసాయపు పంటలు అంచనాలకు మించి పండించారు. జపాన్ పరిపాలన పద్ధతికూడా అవలంబించారు 82689 ఎకరాలను అదనంగా సాగులోకి తెచ్చారు 59926 ఎకరాలభూమిని తిరిగిసాగుచేశారు. (ఇదివరకు చీడుగా వుండేది)

52 భావులను త్రవ్వారు 207 బావులను మరమ్మతు చేశారు 945 మరుగుదొడ్లను కట్టారు 83964 గజాల పొడవున మురుగుకాల్వలు నిర్మించారు

29 పాఠశాలలు క్రొత్తగా తెరచారు 93 సాధారణ పాఠశాలలను ప్రాథమిక విద్యాలయాలుగా మార్చారు 288 సమాజకేంద్రాలు నిర్మించారు 1179 మంది వయోజనాలు విద్యావంతులైరు

7 సహకారసంఘాలు కొలకొల్పారు 5487 మంది వీటిలో చేరారు.

మద్రాసు, ఏప్రిల్ 25 : భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పైటేలి లిగ్నైట్ గనుల ప్రారంభోత్సవమును మే 20 వ తేదీని జరపటానికి అంగీకరించారు

రాజకీయాలనుండి జైప్రకాశ్ నిష్క్రమణ

ప్రజాసోషలిస్టు పక్షంనుంచి రాజీనామా సంకల్పం

కటక్, ఏప్రిల్ 24 భువనేశ్వర్ కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నం కావడంవల్ల త్వరలోనే ప్రజాసోషలిస్టు పక్ష సాధారణ సభ్యత్వానికి కూడా రాజీనామాఇవ్వనలరని, భూదాన కార్యకర్తల సమావేశంలో శ్రీ జైప్రకాశ్ నారాయణ ప్రకటించారు. ప్రజల వ్యక్తిగతాభివృద్ధియే సర్వోదయ ఉద్యమ లక్ష్యమనీ ఈ ఉద్యమంలో భూదానం ఒకభాగం మాత్రమేనని రాజకీయపక్షంతో సంబంధం కలవారు సర్వోదయ లక్ష్యాన్ని సాధించలేరనీ ఆయన తెలిపారు

తెలంగాణా ఆబ్కారీ చట్టం సవరణకు సంఘ నియామకం

హైదరాబాదు, ఏప్రిల్ 25 ఆబ్కారీ చట్టం పరిశీలించి గీత పనివారలకు తగు రక్షణ కల్పించేందుకు అవసరమైనమార్పులను సూచించే నిమిత్తం రెవెన్యూ బోర్డు సభ్యులొకరు, రెవెన్యూ శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శి, ఎక్సయిజు కమిషనరులతో ఒక సంఘాన్ని ఆంధ్ర ప్రభుత్వం నియమించింది

కాసు సభ్యుడు శ్రీయం యస్ రాజలింగం నేడు ఎక్సయిజు మంత్రి శ్రీ కళా వెంకట్రావును కలుసుకుని గీత పనివారల దయనీయమైన పరిస్థితి వివరించారు

గీతపనివారలకు నిరంతరం వృత్తి వుండేలాగున చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆస్ట్రేలియా వాణిజ్య ప్రతినిధులు ప్రధాని శ్రీ నెహ్రూను యీనెల 21 న కలుసుకున్నారు ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ జాన్ జి హుర్లీ సభ్యులను పరిచయం చేస్తున్నారు

జోర్డాన్‌లో అసాధారణ పరిస్థితి ప్రకటన

కొత్తమంత్రివర్గంనిర్మించినట్లువార్త

కెయిరో, ఏప్రిల్ 25 : జోర్డాన్‌లో డా॥ హుస్సేన్ ఖలీకీ ప్రభుత్వం రాజీనామా ఇచ్చిందనీ, హుస్సేన్ రాజు శ్రీ ఇబ్రహీంహాషెంను ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసిందిగా కోరడమేగాక, దేశంలోని అన్నిరాజకీయపక్షాలనూ రద్దుచేసి, అసాధారణస్థితి ఏర్పడినట్లు రాజు ప్రకటించారనీ కైరో రేడియో తెలుపుతున్నది

శ్రీ ఇబ్రహీం హాషెంప్రభుత్వాన్ని నిర్మించారట మంత్రివర్గంలో ఈ కిందవారు మంత్రులుగా వున్నట్లు గూడా కైరో రేడియో చెబుతోంది

(1) ప్రధానమంత్రి,న్యాయమంత్రి శ్రీ ఇబ్రహీం హాషెం, (2) ఉపప్రధాని, విదేశాంగమంత్రి-శ్రీ సమీర్ రిఫాయ్, (3) దేశీయాంగమంత్రి పాలామన్ ఘయ, (4) రక్షణమంత్రి శ్రీ సులేమాన్ తుకాన్ (5) జాతీయ ఆర్థికశాఖ ఖాయ్‌రి, (6) ఆర్థికమంత్రి అంతూన్ హ్యాయ, (7) పునర్నిర్మాణశాఖ అతేఫ్ ఘలి.

ఇప్పటి ఈ ప్రధాని వయోవృద్ధుడు నిన్న దేశంలో ఏవో గల్లంతులు అనీ, జరిగి జోర్డాన్ సిరియా సరిహద్దుల్ని మూసివేసిన వాటిని వేడుతిరిగి తెరిచారు

[తొలి వార్తలు రెండవ పేజీలో]

ఈజిప్టు భారత దేశాల వాణిజ్యం

రూపాయి ద్రవ్యంలో సాగే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 భారత దేశం, ఈజిప్టుమధ్య వ్యాపారాన్ని గురించి గతవారంలో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి, ఈ రెండుదేశాల మధ్య వర్తకవాణిజ్యాలు పెంపొందడానికిలుగా, రూపాయిఖాతాను ఒకదాన్ని నేటినుంచీ ప్రారంభం చేస్తున్నారు

ఈఖాతా భారతప్రభుత్వ వ్యాపార సంస్థ వదుపుతుంది ఎగుమతి దిగుమతి వ్యాపారస్థులకు చెల్లింపుల వ్యవహారంలో అన్ని సౌకర్యాలను చేకూరుస్తుంది

ఈఖాతాను ఉపయోగించి, ఈజిప్టులో ప్రతిసిమెంటులను, భారత దేశంలో వారనరుకు తేయాకు, మిరియాలు, పుగాకు, డీసెల్ ఇంజన్లు, పంపులు, డ్రైచెలరీలు, వసాయ వాలు, మందులు, ఇంజనీరింగుసరుకులు, చేరాలు సాగుతాయి వీటిని భారతదేశం ఈజిప్టుకు ఎగుమతిచేస్తుంది ఈజిప్టు ప్రతి సిమెంటులను, ఇక్కడికి దిగుమతిచేస్తుంది

రష్యా రాయబారిపై అమెరికా దుష్ప్రచారం

మాస్కో, ఏప్రిల్ 24 అమెరికా రష్యా రాయబారి, రాయబార కార్యాలయ ఉద్యోగులకు విరుద్ధంగా అక్కడ జరుగుతున్న దుష్ప్రచారం అధికం అయిందని తెలియజేస్తూ, సోవియట్ యూనియన్ అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్ హెచ్ జేవిస్‌కు ఒకఫిర్యాదును దాఖలు చేసింది

సోవియట్ రాయబారిపై అనేక ఆరోపణలు జరుగుతున్నాయనీ యీ విధమైన దుష్ప్రచారం, సమితిలోని రష్యన్ సిబ్బందిపట్లగూడా సాగుతున్నదనీ యీ ఫిర్యాదులోని అంశాలను వివరిస్తూ సోవియట్ వార్తాసంస్థ టాస్ ఒక ప్రకటన చేసింది

సోవియట్ రాయబారి అమెరికాలో కొనసాగించే కార్యకలాపాలకు యీ వ్యతిరేక ప్రచారం తీవ్ర ప్రతిబంధకంగా పరిణమిస్తున్నదనీ, అయితే రష్యాలోని అమెరికా రాయబార కార్యాలయ ఉద్యోగులపై యిలాంటి ప్రచారం ఎన్నడూ జరగదనీ సోవియట్ ప్రభుత్వం యీ పత్రంలో తెలియజేసింది.

రేడియో ధార్మిక ప్రభావం

ద భారత పరిశోధన ప్రపంచానికి ముఖ్యం

వాషింగ్టన్, ఏప్రిల్ 24 దక్షిణ భారతంలో అణుశక్తి ద్రవ్యప్రభావాన్ని గూర్చి జరుగుతున్న పరిశోధనలు, ప్రపంచానికి ఎంతో ముఖ్యమైనవిగా రూపొందగలవని జాన్ హాప్‌కిన్స్ విశ్వవిద్యాలయం ప్రొఫెసరు డా॥ హెచ్ పెంట్లీగ్రాస్ భావిస్తున్నారు

తిరువాన్‌కూరులో సముద్రతీరంలో మోనోజైట్ ఇసుక పుష్కలం. అక్కడ ఆ సముద్రతీరాల్లో నివసించేవారిమీద, ఈ ఇసుకలోని అణుశక్తి ప్రభావం ఎట్లా ఉంటుందో పరిశోధనలు సాగుతున్నాయి ఇవి ఇంకా సాగవలసిన అవసరం వుంది ఈ పరిశోధన ఫలితాలను బట్టి, అణుశక్తి రేడియోశక్తియా, ఎప్పుడు ప్రమాదకరమవుతుందో తేల్చడం సాధ్యపడుతుంది ఇప్పుడు ఈ ప్రయోగాన్ని గూర్చి వున్న ఆలోచనలు, అప్పుడు చాలా మారిపోవలసి వస్తుంది అనిపిస్తున్నది అన్నారు డా॥ గ్లాస్

అణ్వస్త్ర పరీక్షలు

సమితి సంఘానికి జపాన్ సూచన

లండన్ ఏప్రిల్ 24 : జరిగిన అణ్వస్త్ర పరీక్షలను కనిపెట్టడం సాధ్యమా, కాదా, పరిశీలించేందుకు సమితి ఒక సంఘాన్ని నియమించాలని, ఇందులో ఫ్రాన్స్ పశ్చిమ రాజ్యాల నిపుణులకు ప్రాతినిధ్యం వుండాలని, జపాను సమితి ఆయుధ నిషేధ ఉప సంఘానికి సమర్పించిన ఒక నివేదికలో సూచించింది

ఈ నివేదికలో జపాను చేసిన సూచనలు ఇంకా కొన్నివున్నాయి అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని దృష్టిలో పెట్టుకొని జపాను ఈ సూచనలు చేసింది అని (1) సమితి ఏర్పాటు చేసే సంఘం అణుబాంబు పరీక్షలు ఎక్కడ జరిగినా కనిపెట్టవచ్చు, అని, తేలితే, ఆ పరీక్షలను ఆపడం మంచిది. ప్రస్తుతం వున్న పద్ధతులతో అణ్వాస్త్ర, ఆ పరీక్షలు జరిగినట్లు తెలుసుకోవడం అసాధ్యం అయితే, అట్లా తెలుసుకునే కొత్త పద్ధతులను సృష్టించుకోవాలి (2) అటువంటి కొత్తపద్ధతిని ఏర్పాటు చెయ్యవలసిన అవసరమే కలిగి పక్షంలో, ఆ పద్ధతిని ఎలిగి, స్థాపించేదాకా, అన్ని రాజ్యాలు, తాము చేస్తున్న చేయదలచు పరీక్షలను ముందుగా సమితిలో రిజిస్టరు చేయాలి (3) అట్లా అరాజ్యాలు రిజిస్టరు చేసిన వెంటనే సమితి కార్యదర్శి ఆ విషయాన్ని అందరికీ తెలియ జేయాలి సమితి ఏర్పాటు చేసిన నిపుణుల సంఘానికి గూడా తెలియ జేయాలి అప్పుడు దాని ఫలితాలను, ఆ సంఘంవారు పరిశీలిస్తారు

శ్రీ కళా వెంకట్రావు

హైదరాబాదు, ఏప్రిల్ 25 కాలజార్జ్ చట్టం అమలుగూర్చి పరిశీలించుటకు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు ఇవ్వాళ బయలుదేరి వెళ్లారు అటేల కాసపట్టణంలో కాలజార్జీ చట్టం అమలుగూర్చి కమ్యూనిస్టు పక్షపు కార్యకర్తలు చేసిన సంగతి తెలిసిందే.

అల్పాదాయ వర్గాల వారికి గృహవసతి

సుమారు రు 3 కోట్ల పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 25 ఆంధ్రప్రదేశ్‌లో అల్పాదాయవర్గాల గృహవసతి పథకం క్రింద సుమారు 283 లక్షల 53 వేల ఖర్చుతో 3950 ఇళ్లు కట్టబోతున్నారు

ఇందులో 2300 ఇళ్ళు తెలంగాణా ప్రాంతంలోనూ మిగిలిన 1650 ఆంధ్ర ప్రాంతంలోనూ నిర్మిస్తారు కార్మిక గృహనిర్మాణ పథకం క్రింద ద్వితీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం రు 158 లక్షులతో 200 ఇళ్ళను కట్టాలనుకుంటోంది

ఇంతవరకు వనరాభివృద్ధి సంఘం 4825 ఇళ్ళను నిర్మించిందనీ, ప్రభుత్వం పారిశ్రామిక వనరాభివృద్ధి సంఘానికి రు 5 లక్షలు 50 వేలు విరాళం ఇస్తున్నదనీ అందులో సాధారణంగా పనిమొత్తాన్ని నివేశనస్థలాలు క్రింద, అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారనీ ఒక అధికారి చెప్పారు ఈ సంవత్సరం ఈ మొత్తం అంతేనూ మురికివాడల నిర్మూలకు కేటాయించి వదువున ప్రస్తుతం వనరాభివృద్ధి సంఘం క్రింద గృహనిర్మాణం జరగటం లేదనికూడా ఆయన అన్నారు

భారతప్రభుత్వం మురికివాడల నిర్మూలనకు ఒకపథకం పంపవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వితీయ ప్రణాళికా కాలంలో రు 86 లక్షలు ఖర్చు అయ్యే పథకాన్ని తయారుచేసి పంపింది కాని ఇంతవరకు దానికి కేంద్రంనుండి ఆమోదం రాలేదు. ఇంతకుమించి ఇతర పట్టణాల్లోనూ మురికివాడల నిర్మూలనకు పెద్ద ఎత్తున కృషి ఏమీ జరిగేటట్లు కనబడదు

వనరానికి జనం వత్తిడి ఎక్కువయినందున ఏ పథకంక్రింద ఇళ్ళనుకట్టినా అవి ఖాళీగా వుంటాయనీ మాత్రం ప్రభుత్వం అనుకోవటంలేదు కర్మాలల నుండి సిబ్బంది ఇక్కడికి మారినప్పుడు వనరాభివృద్ధి సంఘం నిర్మించిన 1600 ఇళ్లు ఉపయోగించాయి

వివిధ రాష్ట్రప్రభుత్వాలకు చెందిన ముప్పైమంది ఉద్యోగులు గతివారం ఇక్కడికివచ్చి వనరంలో గృహనిర్మాణ పథకాలు ఎలా అమలుజరుపుతోంది

(4 పేజీ చూడుడు)

బాపట్ల మునిసిపాలిటీ

నోటిఫికేషన్

(సవరింపబడిన 1920 సంవత్సరము మద్రాసుజిల్లా మునిసిపాలిటీల చట్టము 78,80, మరియు 81 సెక్షనుల ననుసరించి ప్రకటన)

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా సవరణ గావింపబడిన 1920 సం॥ మదరాసుజిల్లా మునిసిపల్ చట్టపు 78, 80, మరియు 81 సెక్షనుల ననుసరించి బాపట్ల మునిసిపల్ కౌన్సిలు వారు తమ 27-3-57 తేది గల 275 నెం తీర్మానమును ననుసరించి మునిసిపల్ పరిహద్దులలోని భవనములపై దీపములు పన్ను (Lighting tax) అర్థ సం॥ నకు ప్రస్తుతమున్నదు 3/4% 1 1/2% చొ॥ 1-4-57 నుండి పన్ను విధించుటకు తలపెట్టియున్నారు

ఇందుపై ఆక్షేపణ లేవైన ఉన్నయెడల, సదరు ఆక్షేపణలు 31-5-57 తేదిలోగా మునిసిపల్ ఆఫీసుకు చేరిన యెడల కౌన్సిలువారిచేవిచారింపబడును పై సుదత్తరింపబడిన గడువు తదనంతరము వచ్చు ఆక్షేపణలు విచారింపబడవు

(సం) N రామకోటయ్యలు నాయుడు,
కమీషనరు
మునిసిపల్ ఆఫీసు, బాపట్ల ది 22-4-57

హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

సీలు చేయబడిన టెండర్లు హైవేసు డివిజన్ ఇంజనీరుచే ది 24-5-57 మ॥ 8-00 గం॥ వరకు ఈక్రింద నుదహరింపబడిన పనులకు తీసుకొనబడును

1) కుండపేట ఆలమూరు రోడ్డు మైలు 0/1 లో కుండపేట కాల్వ మీద వంతెన కట్టుట
(2) ద్వారపూడి పుండూరు రోడ్డు మైలు 0/1 లో పామర్రుకోట కాల్వ మీద వంతెన కట్టుట

టెండరు డాక్యుమెంట్లు ది 14-5-57 నుండి ది 23-5-57 వరకు కాకినాడ హైవేసు డివిజన్ ఇంజనీరు ఆఫీసు నుండి ఒక్కొక్కటికి రు 10 16 లు॥ న ప్రైజరీ చలాను ఇచ్చి గాని లేదా డివిజనల్ ఆఫీసులో డబ్బు చెల్లించిగాని తీసికొనవచ్చును ప్రైజరీలో "హైవేసు - X - III - Other Remittances" కాకినాడ డివిజనల్ ఇంజనీరు కాతాకు జమకట్టి పైనచెప్పిన చలాను పొందవలెను టెండర్లతో కట్టవలసిన ధరావతు కుండపేట వంతెన కు రు 2000/- ద్వారపూడి వంతెనకు రు, 1850/- ఈ ధరావతు మొత్తములు కాకినాడ హైవేసు డివిజనల్ ఇంజనీరు కాతాకు "డెటిన్యూ డిపాజిట్సు" కు జమకట్టవలెను

టెండర్లు ఆరోజునే తెరువబడును పనిపూర్తిచేయవలసిన కాలము 1 సం॥

డివిజనల్ ఇంజనీరు
(హైవేసు) కాకినాడ

టాంసిల్‌సైంటు

ఈ మందు రెండు పూటల రాయమందిన గొంతులోని ఉండలను (Tonsils) వాపును పెడుగుదలను తగ్గించి స్వస్థతకు తెచ్చును టెంపిరేచరు 3 అవ్వవ దుంపపుండోరొడ మను ఓషధి ఫార్మస్యుటికల్స్ గుడివాడ

అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెర పోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు ఇది ఎంత పువ్వదనకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజాకరోజు మృత్యువుకు అవస్థపడుతుంటారు ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం ఆకలి తరచుగా చక్కెరతోగాని లేక చక్కెర లేకుండగాని మూత్రం బయలు పెడలటము, దురద మొదలైనవి. దీనివలన అనేక వంత్సరములు పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవరోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గింది అత్యధిక మూత్రం కూడా విపరీతమైంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి వత్యంలేదు ఇన్‌జెక్షన్లు అవసరం లేదు వివరములకు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము

50 మిల్లీలు బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

Venus Research Laboratory (A P)
P O Box No 587 Calcutta

లక్షలాది ప్రజలు వాడునది
గుణమునకు-పేరెన్నికకు

జామా ఆయిల్ అమర్‌కోస్ అనగా గ్లూకోస్ బిస్కెట్ ఉత్పత్తామునకు బలమునకు



జామా రబ్ జామా ఆయిల్ రబ్ జలుబుకు దగ్గుకు తలనొప్పులకు

అమరికోస్ కోటాపాండ్

కమ్యూనిస్టుపార్టీ భవిష్యద్విధానం

ఢిల్లీలో మే 13 నుంచి 6 రోజులు చర్చలు

కేరళపై ఏ ప్రకటనలు చేయవద్దని కార్యదర్శి ఆంక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 కేరళలో తమ పార్టీ అధికారంలోకి వచ్చింది గాబట్టి, దేశంలో ఎటువంటి పద్ధతులను అనుసరించవలసి వుంటుందో నిర్ణయించడానికి భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ఢిల్లీలో మే 13 వ తేదీన సమావేశమౌతుంది ఈ సమావేశం 6 రోజుల పాటు, అంటే మే 18 దాకా జరుగుతుంది అంతకుముందు 9 నుంచి 13 దాకా ఈ పార్టీ పోలిట్‌బూరో చర్చలు సాగిస్తుంది

ఈ సమావేశాలలో రేపు మొన్నటి ఎన్నికలలో తమ పార్టీ సాధించిన లాభాలను, పొందిన నష్టాలను గురించి, చర్చిస్తారు ముందు అనుసరించవలసిన పార్టీ విధానం ఏమిటో సమాలోచిస్తారు తమ పార్టీకి అధికారం దేశంలో ఒక్క రాష్ట్రంలో మాత్రమే లభ్యం అయినా, కేరళ రాష్ట్రాలలోని ప్రభుత్వాలకన్నా, ఇది విశిష్టంగావుంటే దేనికాని తాముదేశంలో నిలబడ్డం కష్టం అనేభావం ఈపార్టీ పెద్దలలో బాగా కన్పిస్తోంది

ఈ సమావేశం జరిగి, పార్టీ విధానం నిర్ణయం అయ్యేదాకా, కమ్యూనిస్టు నాయకులను ఎటువంటి ప్రకటనలు దంచవద్దని కార్యదర్శి శ్రీ అజయఘోష్ కోరారు ముఖ్యంగా కేరళలో ప్రభుత్వాన్ని గూర్చి ఏమి మాట్లాడాలన్నా తన అనుమతిని పొందాలి అని సూచించారు

కేరళలో ప్రభుత్వం ఏర్పడ్డతర్వాత, కమ్యూనిస్టులు దేశం అంతటా కేరళ దినోత్సవాలు చేసి, సోవియట్ వచ్చిన బట్టల్లా మాట్లాడారు దీనితో జాతీయ సందరగళం ఏర్పడిపోయిందని శ్రీ అజయఘోష్ భావిస్తున్నారు పైగా ఈ ప్రకటనలలో ఉపన్యాసాలతో, కేరళ ప్రభుత్వం గూడా ఇరుకున పడిపోతోంది ఇదిఅంతా ఆలోచించే శ్రీ ఘోష్ ఈ ఆదేశాన్ని జారీచేశారు

ఢిల్లీలో జరిగే తన కేంద్ర సంఘం, పోలిట్ బూరోల సభలకు వచ్చినప్పుడు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్ ప్రధానమంత్రిని కలుసుకుంటారు దేశీయ రక్షణ మంత్రిని, రాష్ట్రపతిని గూడా చూస్తారు. అయితే, ఈ సందర్భాలలో పెద్ద ముఖ్యమైన సమాలోచనలు ఏమీజరగవు అయితే, రెండో ప్రణాళికను తాము ఎట్లా తూర్చదలచుకున్నది కూడా దిజ్మాత్రంగా శ్రీ నంబూద్రిపాడ్ వారికి తెలియజేస్తారు

నిరాయుధీకరణకు ఐక్ ఆసక్తి

అగస్టా (జార్జియా) ఏప్రిల్ 24 నిరాయుధీకరణపై యీవారం లండన్‌లో జరుగనున్న చర్చలలో ఒప్పందం అవకాశాలను పూర్తిగా శోధించవలసినదిగా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, అమెరికా ప్రతినిధి వర్గాన్ని ప్రోత్సాహం ఇచ్చి పంపుతున్నారని ఆ అధ్యక్షుడు కార్యాలయాధికారి శ్రీ హాగర్టీ తెలియజేశారు అమెరికా ప్రతినిధి వర్గానికి శ్రీ హెరాల్డ్ స్టాసెన్ నాయకులు

అధ్యక్షుడు మొదటినుంచీ యీచర్చలను విక్కిలి శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నారు

ఆయుధాలపై అదుపు తగ్గింపు, పాధ్యమేనని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు ఈ కార్య వాంఛనీయము మాత్రమే గాకుండా, తప్పనిసరి అని గూడా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు

విదేశాంగ మంత్రి శ్రీ డుల్లెస్‌తో సంప్రదించడానికి శ్రీ స్టాసెన్‌లో ఈ ఉదయం వాషింగ్టన్ వెళ్లారు తరువాత పారిస్ లండన్ వెళ్తారు

అమ్మకమునకు

820-గాలనుల కపాసిటీ టాంకుగల ఫోర్డు వి-8, 1950 మోడల్ ట్రక్కు స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీ డిపో, కాకినాడ వద్ద ఉన్నది ఉన్నట్టి స్థితిలో అమ్మబడును ఉ॥ 8 నుండి సా॥ 5 వరకు ఆఫీసు పనిచేయు దినములలో తనఖీ చేసికొనవచ్చును ఆఫర్లు పీలుచేసిన కవర్లలో, 4-5-57 తేదీలోగా ఆపరేషన్సు మేనేజరు, స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీ, పోస్టు బాక్సు నెం 115, మద్రాసు 1 వారికి పంపకోరడమైనది

శ్రీ త్యాగరాజ గానసభ
ఏటూరు (రిజిస్టర్డు)
ఏప్రిల్ ప్రోగ్రాము
తి 28 4-57 ఆదివారం
కళాక్షేత్రం హాలులో
శ్రీమతి ఎం ఎల్ వసంతకుమారి
అండ్ పార్టీ, మద్రాసు
రేట్లు: రు 10, 5, 2

2 వ వారపు
మద్రాసు - సెలెక్టులో
సుమిత్ర సులోచన మనోహర్
దేశాయ్ నటించిన
సతి అనసూయ
ప్రతిదినం 3 6 15 మరియు
9 30 గంటలకు

'అవకాశాలు సద్వినియోగం చేసుకోండి'

నాయీ బ్రాహ్మణ సభలో మంత్రి సంజీవయ్య హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

వరంగల్, ఏప్రిల్ 24 — 'వెనుకబడినజాతులవారు వైజ్ఞానిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధిని సాధించటానికి వీలుగా ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించింది వీటిని వారు వ్యంగా వినియోగించుకుని పురోగమించాలి' అని ఆంధ్రప్రదేశ్ కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య క్రిందటి ఆదివారంజిల్లా నాయీ బ్రాహ్మణ మహాసభను ప్రారంభిస్తూ విజ్ఞప్తిచేశారు

మహాసభకు శ్రీ ఎమ్మెల్సీ విలయ్య అధ్యక్షత వహించారు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి హయగ్రీవాచారి పతాకోత్సవం జరిపారు

సభకు వచ్చిన ప్రముఖులలో శ్రీయుతులు ఎస్ కొమురయ్య, ఎస్ మల్లేశం, వెంకటస్వామి, వెంకట్రామలు, బిక్షుపతి, బొందయ్య, నాగబల్లి నారాయణ దాలిపర్తి పిచ్చిహరి ప్రభృతులు ఉన్నారు ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ నాగబల్లి కనకయ్య స్వాగతం చెప్పి నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటలసున్న సమస్యల పరిష్కారానికి మహాభిక్షోద్యమం కలదని ఆశించారు

శ్రీ సంజీవయ్య తమ ప్రారంభోపన్యాసంలో ఇంకా యిలా చెప్పారు "ప్రభుత్వం సాంఘిక కళాశాలలోను తదితర విద్యాసంస్థలలోను వెనుకబడిన జాతులవారికి కొన్ని స్థానాలు ప్రత్యేకంగా కేటాయించింది ఉద్యోగాలు విద్యాదంలోకూడా అలాంటి పద్ధతులు అనుసరించవలసి వుంటుందో నిర్ణయించడానికి భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ఢిల్లీలో మే 18 వ తేదీన సమావేశమౌతుంది ఈ సమావేశం 6 రోజుల పాటు, అంటే మే 18 దాకా జరుగుతుంది అంతకుముందు 9 నుంచి 13 దాకా ఈ పార్టీ పోలిట్‌బూరో చర్చలు సాగిస్తుంది

ఈ సమావేశాలలో రేపు మొన్నటి ఎన్నికలలో తమ పార్టీ సాధించిన లాభాలను, పొందిన నష్టాలను గురించి, చర్చిస్తారు ముందు అనుసరించవలసిన పార్టీ విధానం ఏమిటో సమాలోచిస్తారు తమ పార్టీకి అధికారం దేశంలో ఒక్క రాష్ట్రంలో మాత్రమే లభ్యం అయినా, కేరళ రాష్ట్రాలలోని ప్రభుత్వాలకన్నా, ఇది విశిష్టంగావుంటే దేనికాని తాముదేశంలో నిలబడ్డం కష్టం అనేభావం ఈపార్టీ పెద్దలలో బాగా కన్పిస్తోంది

ఈ సమావేశం జరిగి, పార్టీ విధానం నిర్ణయం అయ్యేదాకా, కమ్యూనిస్టు నాయకులను ఎటువంటి ప్రకటనలు దంచవద్దని కార్యదర్శి శ్రీ అజయఘోష్ కోరారు ముఖ్యంగా కేరళలో ప్రభుత్వాన్ని గూర్చి ఏమి మాట్లాడాలన్నా తన అనుమతిని పొందాలి అని సూచించారు

కేరళలో ప్రభుత్వం ఏర్పడ్డతర్వాత, కమ్యూనిస్టులు దేశం అంతటా కేరళ దినోత్సవాలు చేసి, సోవియట్ వచ్చిన బట్టల్లా మాట్లాడారు దీనితో జాతీయ సందరగళం ఏర్పడిపోయిందని శ్రీ అజయఘోష్ భావిస్తున్నారు పైగా ఈ ప్రకటనలలో ఉపన్యాసాలతో, కేరళ ప్రభుత్వం గూడా ఇరుకున పడిపోతోంది ఇదిఅంతా ఆలోచించే శ్రీ ఘోష్ ఈ ఆదేశాన్ని జారీచేశారు

ఢిల్లీలో జరిగే తన కేంద్ర సంఘం, పోలిట్ బూరోల సభలకు వచ్చినప్పుడు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్ ప్రధానమంత్రిని కలుసుకుంటారు దేశీయ రక్షణ మంత్రిని, రాష్ట్రపతిని గూడా చూస్తారు. అయితే, ఈ సందర్భాలలో పెద్ద ముఖ్యమైన సమాలోచనలు ఏమీజరగవు అయితే, రెండో ప్రణాళికను తాము ఎట్లా తూర్చదలచుకున్నది కూడా దిజ్మాత్రంగా శ్రీ నంబూద్రిపాడ్ వారికి తెలియజేస్తారు

నిరాయుధీకరణకు ఐక్ ఆసక్తి

అగస్టా (జార్జియా) ఏప్రిల్ 24 నిరాయుధీకరణపై యీవారం లండన్‌లో జరుగనున్న చర్చలలో ఒప్పందం అవకాశాలను పూర్తిగా శోధించవలసినదిగా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, అమెరికా ప్రతినిధి వర్గాన్ని ప్రోత్సాహం ఇచ్చి పంపుతున్నారని ఆ అధ్యక్షుడి కార్యాలయాధికారి శ్రీ హాగర్టీ తెలియజేశారు అమెరికా ప్రతినిధి వర్గానికి శ్రీ స్టాసెన్ నాయకులు

అధ్యక్షుడు మొదటినుంచీ యీచర్చలను విక్కిలి శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నారు

ఆయుధాలపై అదుపు తగ్గింపు, పాధ్యమేనని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు ఈ కార్య వాంఛనీయము మాత్రమే గాకుండా, తప్పనిసరి అని గూడా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు

విదేశాంగ మంత్రి శ్రీ డుల్లెస్‌తో సంప్రదించడానికి శ్రీ స్టాసెన్‌లో ఈ ఉదయం వాషింగ్టన్ వెళ్లారు తరువాత పారిస్ లండన్ వెళ్తారు

పారశాలల వార్షికోత్సవాలు

నిడుమోలు, ఏప్రిల్ 20 బోర్డు ఉన్నతపాఠశాల 7 వ వార్షికోత్సవం జిల్లావిద్యాశాఖ మాజీ అధికారి శ్రీ కె సి పాత్రో అధ్యక్షతన జరిగింది

పాఠశాల నిర్వహణసంఘఅధ్యక్షుడు శ్రీ సి వెంకట్రామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి గోపాలకృష్ణమూర్తి వార్షికనివేదిక సమర్పించారు శ్రీయుతులు ఎ ఎస్ అవధాని, వి ఎస్ ప్రకాశరావు వి పూర్ణచంద్రరావు ప్రభృతులు ప్రస్తుత విద్యావిధానంలోని లోటుపాట్లను వివరించి వాటిని పరిష్కరించుకు సూచనలుచేశారు శ్రీ వేమూరి సీతారామశాస్త్రి కావ్యగానంచేశారు వివిధ ఆటలపోటీలలో గెలుపొందినవారికి శ్రీ కె సంజాండయ్య బహుమానాలు పంచిపెట్టారు శ్రీ కె శివాంజనేయులు వందనసమర్పణం చేశారు

అమ్మనబ్రోలు

సి ఎస్ ఆర్ బోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం ఇటీవల చీరాల కళాశాల ప్రధానాధ్యాపకుడు డాక్టరు టి రామారావు అధ్యక్షతన జరిగింది

సభను ఒంగోలుకళాశాల అధ్యాపకుడు శ్రీ ఆర్ ఎస్ రామచంద్రరావు ప్రారంభించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి రామమూర్తి వార్షిక నివేదిక సమర్పించారు శ్రీయుతులు కె వి నారాయణరావు, ఎస్ వెంకయ్య జి చంద్రశేఖరరావు మాట్లాడారు పాఠశాల ప్రధానదాతి శ్రీ సి రామశేర్మ కుమారుడు శ్రీ భరత శాస్త్రి వివిధఆటపోటీలలోను, విద్యా విషయిక పోటీలలోను గెలుపొందిన విద్యార్థులకు బహుమానాలు పంచిపెట్టారు విద్యార్థినులు "ధృవవిజయం" నాటకం ప్రదర్శించారు శ్రీ పి రామమూర్తి వందనసమర్పణం చేశారు

పునాదిపాడు

బోర్డుఉన్నతపాఠశాల వార్షికోత్సవం 17 వ తేదీన పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కె అచ్చమాంబ అధ్యక్షతన జరిగింది

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం మూర్తిశాస్త్రిరావు సభికులకు స్వాగతంచెప్పి వార్షికనివేదిక సమర్పించారు శ్రీయుతులు ఎ రాఘవాచార్యులు, బి శేషాచార్యులు, టి వి సుబ్బారావు, టి లక్ష్మణ్యనాయుడు ప్రభృతులు ప్రసంగించారు చేరపని మాద గ్రామానికివచ్చిన పార్లమెంటు సభ్యుడు శ్రీ వి ఎస్ మూర్తి ప్రత్యేక ఆహ్వానంపై ఉత్సవానికిహాజరయ్యారు వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ టి వి సుబ్బారావు బహుమానాలు పంచిపెట్టారు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వినోద కార్యక్రమాలు నిర్వహించారు

సింగుపురం

శ్రీ బొంతా అప్పారావుపంతులు స్మారకోన్నత పాఠశాల ప్రథమవార్షికోత్సవం నిన్న జిల్లాఅదనపు న్యాయమూర్తి శ్రీ వైద్యనారాయణ అధ్యక్షతన జరిగింది

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి రామారావు సభికులకు స్వాగతం చెప్పి వార్షికనివేదిక సమర్పించారు శ్రీ కొత్తపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి నరసింహం॥ శ్రీ॥ బొంతా అప్పారావు పంతులు విద్యాభిమానాన్ని ప్రశంసించారు జిల్లాబోర్డు ప్రత్యేకాధికారి అంతరంగిక సలహాదారు శ్రీ కె నరసింహరాజు, శ్రీ ఎం తిరుమలరావు ప్రభృతులు ప్రసంగించారు వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన వారికి శ్రీ వి నరసింహం బహుమానాలు పంచిపెట్టారు విద్యార్థులు వినోదకార్యక్రమాలు నిర్వహించారు

పెదపులివర్రు

శ్రీ వాడేళ్ళ సుబ్బరాయచౌదరి బోర్డుఉన్నతపాఠశాల సారస్వతసంఘ వార్షికోత్సవం ఇటీవల శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది

శ్రీ ఎం మల్లికార్జునశాస్త్రి విద్యార్థులు క్రమశిక్షణ అనేవిషయంపైనా, శ్రీ టి నారాయణలాల్ "ఆంధ్ర భాషామాధుర్యాన్ని" గూర్చి ప్రసంగించారు శ్రీ జి సీతారామయ్య విద్యార్థుల విధులను వివరించారు వివిధ విద్యావిషయిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పతాకాధ్యక్షులు బహుమానాలు పంచిపెట్టారు సారస్వత సంఘ కార్యదర్శి శ్రీ ఎం లక్ష్మీనారాయణ వందనసమర్పణం చేశారు

(స్వ వి)

అవకాశాల వినియోగం కూడా తెలియజెప్పాలి

శ్రీ ఆరెళ్లి బుచ్చయ్య ప్రసంగిస్తూ ఇలా చెప్పారు "వెనుకబడిన జాతుల వారికి ప్రభుత్వం కొన్ని పదుపాయాలు కలిగించిన మాట వాస్తవమే అయితే అవి పరిపోవు పైగా కలిగించిన పదుపాయాలను వారు (వెనుకబడిన జాతుల వారు) ఎలా వినియోగించుకోవాలో తెలియజెప్పే బాధ్యతకూడా పాయకులమీద ఉన్నది మద్యపానం వెనుకబడిన జాతులవారి పతనానికి దారి తీస్తోందని అందరికీ తెలిసిన విషయమే అయితే మరి గీతపనివారికి మరో విధమైన జీవనోపాధి చూపించటం అవసరమని కూడా గ్రహించాలి"

"యాత్రాస్థలాలలో నాయీ బ్రాహ్మణులకు "శిర ఖండన" వృత్తి బల్ల పరిగా ప్రతిఫలం ముట్టటంలేదు నాయీ బ్రాహ్మణులలో అనుపయోగంగా వస్తున్న "మంత్రిసాని" వృత్తి క్రమంగా అంతరించిపోతుంది ప్రభుత్వం ఇలాంటి సమస్యలను పరిశీలించి తగు సహాయం చెయ్యాలి"

శ్రీ కాలిపర్తి పిచ్చిహరి మాట్లాడుతూ పూర్వ సమాజంలో నాయీ బ్రాహ్మణులు ఆయుర్వేదం, సంగీతం మొదలైన విద్యలలో కూడా ప్రావీణ్యం సంపాదించేవారనీ ఇప్పటి వారుకూడా వాటిని అభ్యసించాలనీ అన్నారు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇ మధుసూదనరావు, శాసన భ్యులు శ్రీమతి కనకరత్నమ్మ, శ్రీయుతులు బి చంద్రమౌళీశ్వరరావు, డా॥ టి ఎస్, మూర్తి బి రంగనాయకులు కూడా ప్రసంగించారు

మహాసభ నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశిస్తూ శ్రీయుతులు పాదన్ ఆలీఖాన్ మందులువరసింగరావు, అల్లూరి త్యాగరాయణరాజు, గొరు లచ్చన్న ప్రభృతులు సందేశాలు పంపారు

సెటిల్మెంటు లెఖ్ఖలకు రు 20 బోనసు

ఇమ్మనిడోన్ తాలూకా గ్రామోద్యోగుల్ల విజ్ఞప్తి

డోన్, ఏప్రిల్ 22: డోన్ (ద్రోణాచలం) తాలూకా గ్రామాధికారులు గ్రామ కాపర్లు నిన్న ఇక్కడ సమావేశమై, సెటిల్ మెంటుతిరం పెంచడానికి సంబంధించిన లెక్కలు తయారుచేయడానికి ఒక నెల వ్యవధి కావాలని వాటిని తయారుచేసినందుకు రు 20 బోనసు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు

గ్రామోద్యోగుల విషయంలో నిరాదరణ చూపుతున్న ప్రభుత్వ వైఖరిపట్ల అసమ్మతినూచకంగా జమాబందీ భత్యం తీసుకోవడానికి నిరాకరిస్తూ గ్రామోద్యోగుల పరిస్థితులు అభివృద్ధి పరచడానికి రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం జరిపే నిర్ణయాలు పాటించగలమని ప్రకటిస్తూ వారు మరొక తీర్మానం చేశారు

అమ్మకం పన్నుల వ్యవహారాల న్యాయస్థానం

హైదరాబాదు, ఏప్రిల్ 24 హైదరాబాదులోని అమ్మకపు పన్నుల అప్పీళ్ళ పరిష్కార న్యాయస్థానం ఈనెల 25 నుంచి జూన్ 24 వ తేదీ వరకూ రోజూ ఉదయం 8 నుంచి పదకొండింటి దాకానూ మధ్యాహ్నం మూడింటినుంచి సాయంకాలం అయిదింటి దాకానూ పనిచేస్తుంది

యూరప్‌కు అమెరికా పెట్రోల్ సరఫరా

లండన్, ఏప్రిల్ 24: పశ్చిమ యూరప్ రాజ్యాలకు అమెరికా సాధారణంగా సరఫరాచేసే పెట్రోల్ మొత్తానికి సూయజ్ కాలువ స్తంభించినందువల్ల, 1956 నవంబరు మొదలు 1957 ఫిబ్రవరి మధ్యవరకు పదిరెట్లు సరఫరాఅయింది.

ఆకాశవాణి

శనివారం, ఏప్రిల్ 27

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6 50 సుప్రభాత్ 7 తెనుగు వా 7-15 జానాజాయుడు 7 45 కన్నడ వా 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8 30 భజన్ 8 45 సుగమ్ సంగీత్

మ॥ 12-30 ఫిల్మ్ గానే 12 50 మరాటీ వా 1 వనితావాణి (విజయవాడ నుంచి రిలే) 1 30 ఖల్మ్ గీతాలు 1 50 తెనుగు వా

సా॥ 5 30 గీతావళి 5 45 కర్ణాటక సంగీతపాఠం 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా 6 15 టి ఆర్ మహాదేవన్ 6 30 గ్రామసీమ 7 తెనుగు వా 7-15 గ్రామసీమ 7 30 లోక భ్రమణం (విజయవాడనుంచి రిలే) 7-45 ఫుజల్ 8 రాష్ట్రీ అభివృద్ధి కార్య క్రమాలు (దర్భ) 8-15 హిందీ ప్రసంగం 8-30 ఆకాశవాణి వార్తా సమీక్ష (ఆంగ్లం) 8 40 ఈవారపు పాట (హిందీ) 8 45 ఆజ్ కల్ (ఉర్దూ సమీక్ష) 9 ఆంగ్ల వా 9 15 ఉర్దూ వా 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమ (ఢిల్లీ నుంచి రిలే) 11 ప్రసార సమాప్తి

విజయవాడ
(857 1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6 35 ప్రసారవిశేషాలు 6-40 భక్తిరంజని 7 తెనుగు వా 7-15 బొమ్మరిల్లు 8 ఆంగ్ల వార్తలు

మ॥ 1 వనితావాణి 1 30 వాద్య సంగీతం 1-40 హిందీ వా 1-50 తెనుగు వార్తలు

సా॥ 5-30 టి రామలక్ష్మి 6 స్థానిక ప్రకటనలు 6 5 ప్రాంతీయ వా 6 15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెనుగు వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 లోకభ్రమణం (సుడిపాట శ్రీహరికృష్ణ 7-45 ఫిల్మ్ గీతాలు 8 రాష్ట్రీ అభివృద్ధి ప్రణాళికలు (హైదరాబాదు నుంచిరిలే) 8-15 టి రామలక్ష్మి 8-30 ఆకాశవాణి వార్తా సమీక్ష (ఢిల్లీ నుంచి రిలే) 8-40 గీత మంజరి 9 ఆంగ్ల వా 9 15 రాగ ప్రసారం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుంచి రిలే) 11 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)
(819 1 మీటర్లు)

ఉ॥ 6 50 స్వాగతం, 6 55 కార్యక్రమ వివరణ, 7 వాద్యసమ్మేళనం, 7-15 తె వా, 7-30 ఎ సుందరేశన్

మ॥ 1 వనితావాణి (విజయవాడ నుంచి రిలే), 1 30 గీతమంజరి, 1 40 హిం వా, 1-50 గీతమాలిక, 2 తె వా, 2-10 ఎ. వరె, 2 15 ఆర్ సరస్వతి, 2-45 సుగమ్ సంగీత్

సా॥ 5 పిల్లల కార్యక్రమం (ఆంగ్లం), 5-30 వీణ టి ఎస్ రామచంద్ర అయ్యర్, 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 సుందరేశన్ 6 45 ఎం వి మధురం, 7 15 తె వా, 7-30 క్లారినెట్ ఎస్ రాధాకృష్ణనాయుడు, 8 తె నాటిక, 8 30 ఎం ఎస్ రాజగోపాలఅయ్యర్, 9-45 పాశ్చాత్యసంగీతం, 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)
(211 8, 41 82 మీటర్లు)

ఉ॥ 6 50 ఎ వరె 7 తె వా 7-15 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే) 8 ఆం వా

మ॥ 1 గీతమాలిక 1 30 ఆం వా 1 40 గీతమంజరి 1 50 తె వా 2 వీణ 2 15 శిరువర్ నిగమ్సీ

సా॥ 5 ఎ వరె 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం వా, 6 05 ప్రాంతీయ వార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 లోకభ్రమణం (విజయవాడనుంచి రిలే) 7-45 సుగమ్ సంగీత్ 8 రాష్ట్రీ అభివృద్ధి కార్యక్రమాలు (హైదరాబాద్ నుంచి రిలే) 8 15 సుగమ్ సంగీత్ 8 30 ఆకాశవాణి వార్తా సమీక్ష 8 40 విరాసు సంగీతం 8 45 తె ప్రసంగం 9 ఆం వా 9-15 వాద్య సంగీతం 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుంచి రిలే) 11 ప్రసార సమాప్తి

పశువైద్య కళాశాల

బాపట్లలోనే ఉంచాలి

బాపట్ల, ఏప్రిల్ 22 సుమారు 6 లక్షల వ్యయంతో ఇక్కడ నెలకొల్పిన ఆంధ్ర పశువైద్య కళాశాలను శాశ్వతంగా ఇక్కడే ఉంచాలని పట్టణ కాంగ్రెసు సంఘం 20 వ తేదీన శ్రీ ఎల్ వి మనోహరరావు అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

పశువైద్య కళాశాలను 1955 సంవత్సరంలో ఇక్కడ నెలకొల్పారు రాష్ట్రప్రభుత్వం కళాశాలకు భవనం నిర్మించిఇచ్చి అవసరమైన పరికరాలకోసం రు 2 లక్షలు మంజూరుచేసింది కేంద్రప్రభుత్వంకూడా రాష్ట్రంలో పశువైద్య కళాశాల ఉండవలసిన అవసరాన్ని గుర్తించి 1955 56 ఆర్థిక సంవత్సరంలో ఈ కళాశాలకు రు 40 లక్షలు మంజూరుచేసింది కానీ కళాశాలను శాశ్వతంగా ఎక్కడపెట్టాలో రాష్ట్రప్రభుత్వం సకాలంలో నిర్ణయించుకోనందున మంజూరైన ఆ ధనం వినియోగంలోకి రాలేదు

కేంద్రప్రభుత్వం లోగడ మంజూరు చేసిన రు 40 లక్షలు ఇప్పుడు ఇవ్వాలని కూడా సమావేశం కోరింది

(స్వ వి)

క్రీడారంగం

వ్యాయామప్రావీణ్యాంకల ఉద్యోగులకు ఉన్నతి

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని గోపాలరెడ్డి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

కడప, ఏప్రిల్ 24 "ఆటలలోను వ్యాయామ క్రీడలలోను ప్రాముఖ్యం గడించే ప్రభుత్వోద్యోగులకు, ప్రాపాపన్న విషయంలో ప్రాధాన్యం ఇ

వరంగల్లులో ఇంజనీరింగు కళాశాల స్థాపన

రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పట్టాభిరామారావు ప్రకటన

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

వరంగల్లు, ఏప్రిల్ 23 "వరంగల్లులో ఇంజనీరింగు కళాశాల నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుం"దని నిన్న హనుమకొండలో అంతర పాఠశాలల ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టే సందర్భంలో జరిగిన సభలో విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు ప్రకటించారు

ఇక్కడ ఇంజనీరింగు కళాశాల నెలకొల్పడానికిగాను ఉచితంగా భవనాలు ఇవ్వడానికి వింగళి సోదరులు జాగ్రాణం చేశారు.

శ్రీ పట్టాభిరామారావు ఇంకా ఇలా చెప్పారు: "రాష్ట్రంలో సమాజవంపద విస్తారంగా ఉన్నది ఆ సంపద వినియోగించుకుని రాష్ట్రం అభివృద్ధిపరచడానికి పదిలోయ ప్రాజెక్టులు, కొత్త పరిశ్రమల అవసరం వాటి నిర్మాణానికి సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు కావాలి ఇతర రాష్ట్రాలలో సమూహంగా ఆంధ్ర రాష్ట్రాన్నికూడా అభివృద్ధిపరచడానికి కృషిచేయడం ప్రధాన కర్తవ్యం రాష్ట్రంలో సాంకేతిక శిక్షణ కేంద్రాలు, ఇంజనీరింగు కళాశాలలు నెలకొల్పడానికి ప్రభుత్వం తన కృషి చేయగలదు

"రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతం వెనుకపడినది ఈ వ్యత్యాసం సాధ్యమైనంత త్వరలో నిర్మూలించవలసిన అవసరం ఉన్నది అందుకు ప్రభుత్వము, ప్రజలు పరస్పరసహకారంతో కృషి చేయాలి"

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామయ్య విద్యాశాఖ మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ప్రధానోపన్యాసకులు శ్రీ మీర్జా మహమూద్ అలీబేగ్, స్థానిక పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి హయగ్రీవాచారి ప్రసంగించారు ఆటల పోటీల నిర్వాహకసంఘ కార్యదర్శి శ్రీ వి సుబ్బారావు నివేదిక సమర్పించారు

ఆటల పోటీలలో గెలుపొందినవారికి శ్రీ పట్టాభిరామారావు బహుమతులు పంచిపెట్టారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఎం. బి. బి. ఎస. ఫలితాలు

వాల్తేరు, ఏప్రిల్ 25 ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యర్యాన యీ సంవత్సరం (1957) మార్చి-ఏప్రిల్ మాసాలలో జరిగిన ఎం బి బి. ఎస్, (ప్రథమ), బి బి ఎస్‌సి (ద్వితీయ వర్షం) పరీక్షలలో దిగువ నెంబర్లుగల విద్యార్థులు పరీక్షాఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

ఎం. బి. బి. ఎస్ (ప్రథమ)-మొదటి విభాగం

1 2 3 4 6 7 8 9 10 12 13 14 16 18 19 20 22 28 69 70 71 72 73 74 76 77 78 79 80 81 82 83 84 87 88 89 90 91 92 93 94 96 97 98 99 101 మరు 112.

5 15 17 85 86 100 నెంబర్లు గల విద్యార్థులు పరీక్షాఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

రెండవ విభాగం

ప్రథమ శ్రేణి ఎవ్వరూ లేరు

ద్వితీయ శ్రేణి: 24 25 26 28 29 30 31 32 33 34 35 38 41 43 44 46 49 50 51 52 53 55 57 58 59 60 61 62 64 65 66 67 113 115 118 123 124 125 126 127 128 129 131 132 133 134 135 138 140 141 143 144 145 146 147 152 153 156 159 162 164 166 167 168 169 170 172 175 177 179 183 184 185 187 188 191 192 193

అనాటమీలో ఉత్తీర్ణులైనవారు — 119, 130, 139

ఫిజియాలజీలో ఉత్తీర్ణులైనవారు — 22 36 40 42 47 68 116 117 121 142 148 150 154 158 160 165 190

48 66 137 176 నెంబర్లుగల విద్యార్థుల పరీక్షాఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

బి. వి. ఎస్‌సి, ఎ హెచ్. (ద్వితీయ వర్షం)

ప్రథమశ్రేణి: ఎవ్వరూ లేరు

ద్వితీయశ్రేణి 70 71 78 74 77 81 90 100 107 109 112

అనాటమీలో ఉత్తీర్ణులైనవారు — 69 83 84 87 97 106

ఫిజియాలజీలో ఉత్తీర్ణులైనవారు—(ఎక్స్‌పరిమెంటల్ ఫిజియాలజీతో కూడా) 80 83 84 89 91 93 95 98 99 102 103 104 106 108 111

ఎనిమల్ హస్బండరీ-హైజీన్ 76 84 89 91 95 97 98 102

పాథాలజీ, బాక్టీరియాలజీ (ఇమ్యూనాలజీతోకూడా) 68 69 76 80 81 87 89 91 95 99 104 108.

ఖద్దరు గ్రామ పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్ కుటీర మండలి మంత్రి సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 24: "ఆంధ్రప్రదేశ్‌లో గ్రామపరిశ్రమలను ఇంకా బాగా అభివృద్ధి చెందడానికి వీలుగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతంలోని ఖద్దరు, గ్రామ పరిశ్రమల మండలులను వీలైనంత త్వరలో కలిపివేసే ఏర్పాట్లు చెయ్యాలి" అని ప్రణాళికలశాఖామంత్రి బసవరాజు చెప్పారు ప్రస్తుతం తెలంగాణాలో పనిచేస్తున్న ఖద్దరు గ్రామ పరిశ్రమల మండలి చట్టబద్ధమైనది ఆంధ్రలో ఈమండలి సలహాలిచ్చే సంఘంగా మాత్రమే వ్యవహరిస్తోంది

ఖద్దరు గ్రామపరిశ్రమల మండలి యేర్పాటు చేసిన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి ఇంకా ఇట్లా చెప్పారు "కేంద్ర ఖద్దరు, గ్రామ పరిశ్రమమండలి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చే ధనసహాయాన్ని అప్పులనూ బాగా వినియోగించుకోవాలంటే ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని ఖద్దరు గ్రామ పరిశ్రమల మండలులను కలిపివేయడం అవసరం"

"కుటీరపరిశ్రమలు బాగా అభివృద్ధి చెందక పోవడానికి సమర్థవంతమైన సంస్థల లేకపోవటమే ప్రధాన కారణమనుకుంటాను చేతివృత్తులు బాగా అభివృద్ధిచెందడానికి సహకార సంఘాలు ఉపయోగపడవు మరి ఈ సహకార సంఘాల నిర్వహణకు శిక్షణ పొందిన సమర్థులు తగినంత మంది దొరకటంలేదు సమర్థులయిన నిర్వాహకులు లేనందువల్ల హైదరాబాదులో ఏర్పాటయిన అనేక పారిశ్రామికసహకార సంఘాలు నామరూపాలు లేకుండా పోయినవి కోటి మానవులు సుఖంగా బ్రతకడానికి వీలుగా అవసరమయితే కొంచెం ఎక్కువధర అయినా లెక్కచెయ్యకుండా కుటీర పరిశ్రమలలో తయారయ్యే వస్తువులను కొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను"

మంత్రికి స్వాగతం చెబుతూ హైదరాబాదు ఖద్దరు, గ్రామ పరిశ్రమల మండలి కార్యదర్శి శ్రీ వైద్యనాథన్ వివరించారు ప్రదర్శనలో ఏర్పాటయిన నూలు గాజులను కాటిలెల్లం, నూలు వడుకు కేంద్రాలనూ తదితర కేంద్రాలనూ మంత్రి చూచారు

గాంధీ చూపిన మార్గాన నడవాలి

హరిజనులకు సంజీవయ్య సలహా

వరంగల్లు, ఏప్రిల్ 21 హనుమకొండలోని బసీత్‌నగర్ పాఠశాల వార్షికోత్సవ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వసాంఘికసంక్షేమశాఖామంత్రి శ్రీ డి సంజీవయ్య గాంధీజీ చిత్రపటం ఆవిష్కరించారు "హరిజనుల పరిస్థితులు అభివృద్ధిపరచడానికి గాంధీజీ యావజ్జీవితం కృషిచేశారనీ హరిజనులు గాంధీజీ చూపిన మార్గం అనుసరించి ముందుకురావా"లని శ్రీ సంజీవయ్య చెప్పారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామబాబు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు వార్షికోత్సవ సభకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ హెచ్ రామయ్య అధ్యక్షత వహించారు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి హయగ్రీవాచారి కూడా ప్రసంగించారు

వరంగల్లుజిల్లా, పట్టణ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సంఘాలు, జిల్లా వెనుకపడిన జాతుల సంఘము రాష్ట్రప్రభుత్వసాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ సంజీవయ్యను సన్మానించినవి. సన్మానసభకు శ్రీ పులి అయిలయ్య అధ్యక్షత వహించారు (స్వ వి)

పశువ్యాధి నివారణకు రాజోలు తాలూకాలో కృషి

రాజోలు, ఏప్రిల్ 22 తాలూకాలో పశువులకు కలుగుతున్న మహమారివ్యాధిని నిరోధించేందుకు జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ పట్నాయక్ అధ్వర్యాన సర్వత్ర చర్యలు తీసుకుంటున్నారు

పట్టణ పశువైద్య శాఖోద్యోగి శ్రీ పి రామారావు ప్రత్యేక సిబ్బందితో బయలుదేరి చింతపల్లి, లక్కవరం మొదలైన గ్రామాలలోని పశువులకు ఇంజక్షన్లు చేస్తున్నారు డా॥ దశరథ రామయ్య కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు (స్వ వి)

హరికథకులను కూడా కళాకారులుగా గుర్తించాలి

వసంతరావు వెంకటరావు విజ్ఞప్తి: సూర్యనారాయణ భాగవతార్‌కు సన్మానం

విజయనగరం, ఏప్రిల్ 22. సంగీత సాహిత్య నటనా చాతుర్యంతో సర్వజనరంజకంగా హరికథ చెప్పే భాగవతులను కూడా కళాకారులుగా ప్రభుత్వం గుర్తించి ఉచితసన్మానం చేస్తూ వుండాలని శ్రీ వసంతరావు వెంకట్రావు నిన్న శ్రీ చొప్పల్లి సూర్యనారాయణ భాగవతర్‌కు పురప్రముఖులు, శిష్యులు జరిపిన సన్మానసభ కధ్యక్షత వహిస్తూ చెప్పారు

సభ సంస్కృత పండితుల వేదపఠనంతో ప్రారంభమయింది శ్రీ వెంకటరావు ఇలా అన్నారు

"హరికథకుడికి సంగీతం, సాహిత్యం, నటనా ప్రావీణ్యం, వృత్తి మొదలైన అనేక శాఖలలో పాండిత్యం వుండాలి హరికథ అంటే ఏకపాత్రాభినయం అవవచ్చు శ్రీరాముడు మొదలు రావణుడువరకూ అన్ని పాత్రలనూ అవగాహన చేసుకొని, తన సంగీత సాహిత్య నటనా చాతుర్యంతో సర్వజనరంజకంగా హరికథ చెప్పవలసివుంటుంది ఇటువంటి హరికథకులను కళాకారులుగా ప్రభుత్వం ఎందుకు గుర్తించదో తెలియదు ఇతర కళాకారులతో పాటు హరికథకులను కూడా ప్రభుత్వం ఉచితరీతిని సన్మానిస్తూ వుండడం ఎంతయినా సమంజసం"

సన్మాన సంఘం తరపున శ్రీ భాగవతార్‌కు యా 1116, కాలువ, పట్టు పందలచాపు, సన్మాన పత్రం సమర్పించారు శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు భాగవతార్ ఒక సవర్ణ ఘంటాకంకణాన్ని బహూకరించారు శ్రీ బలిజేపల్లి, గోదావరిరాజా అర్థ సూట పదహారులు, శిష్యబృందం తరపున శ్రీ అంజనేయులు సూట్లపదహారు, సమర్పించారు. శిల్పాచార్య శ్రీ అదిరాజు, సుబ్రహ్మణ్యం, కాపర్తి కన్నయ్య పంతులు పాట్నూరి బాలయ్య పెన్మత్సరాజు, గోపాలరావు భాగవతార్, మహారి తాతా సుబ్బలక్ష్మి, సుందరశాస్త్రి, వెంకట రామదాసు, శ్రీ కొండ్రేగుల సూర్యనారాయణమూర్తి, తాతారావు బులుసుచిట్టి, సుందరరామశాస్త్రి, ఆకాశపు చిన అప్పలస్వామి, ఖండవిల్లి భానుమూర్తి, ప్రభృతులు శ్రీ భాగవతార్‌ను యథాచితరీతిని సత్కరించారు శ్రీయుతులు ఘంటసాల, వెంకటేశ్వరరావు, ఎస్ నాగేశ్వరరావు, చిత్తూరు, నాగయ్య, రాయప్రోలు, సుబ్బారావు కృష్ణశాస్త్రి మొదలుసువారు సందేశాలు పంపారు

శ్రీ భాగవతార్ జవాబిస్తూ అందరి అభిమానాన్ని సంపాదించ గలగడమే తమప్రతిభ అనుకుంటున్నానున్నారు అందరి వాత్సల్యం, అభిమానం తమ భావి పురోగమనానికి ఇతోధిక బలాన్ని చేకూర్చగలదనని నమ్ముతున్నానున్నారు సమాజానికి ముందు శ్రీ భాగవతార్‌ను పురవీధులలో ఊరేగించారు (స్వ వి)



విద్యావంతులైన నిరుద్యోగులకు న్యూఢిల్లీలో ఒక వృత్తి శిక్షణ కేంద్రాన్ని స్థాపించారు. దీనికి యీ నెల 21 వ తేదీన కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభం చేశారు ఇటువంటివి మరో మూడు లక్నో, కలకత్తా, కలంచేరి (కేరళ)లలో స్థాపిస్తారు. ఢిల్లీలో 250 మందికి వడ్రం, కాయకటం, కమ్మరం, పనులలో శిక్షణ ఇస్తారు. భారత సేవక సమాజం దీనిని 6 నెలలపాటు నిర్వహిస్తుంది.



జ్వాలాముఖిప్రాంతంలో చమురు అన్వేషణకు పంజాబ్ గవర్నరు సి పి యస్ సింగ్ యీనెల 20 వ ప్రారంభంచేశారు భూమిలోకి 10 వేల అడుగులవరకు దింపి అన్వేషించడానికి యీ యంత్రాన్ని వుపయోగించవచ్చు దీని ఎత్తు 142 అడుగులు దీనిని రు 40 లక్షలకు రుమేనియాలో కొన్నారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో చమురు అన్వేషణకు కేటాయించిన రు 80 కోట్ల పథకం అమలులో ఇది ప్రథమ చర్య

దక్షిణ భారతానికి ఏక విద్యుత్ప్రసార మండలం

మదరాసు, ఏప్రిల్ 25, ఆంధ్రా, మదరాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలనూ, బొంబాయిలో కొన్నిప్రాంతాలను కలిపి విద్యుత్ ప్రసారానికి ఒక బృహత్ మండలంగా ఏర్పాటు చేయదలచినట్లు, కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి సంఘ సభ్యుడు శ్రీ హాయల్ వెల్లడించారు

శ్రీ హాయల్ మంగళవారం ప్రభుత్వ విద్యుచ్ఛక్తి ఇంజనీర్ల సంఘం సమావేశంలో మాట్లాడుతూ, దేశంలో ఆర్థికాభివృద్ధికి పనికి వచ్చే జలవిద్యుచ్ఛక్తి సంపద 850 లక్షల కిలోవాట్ల వరకు వుండవచ్చనీ అందులో మొదటి ప్రణాళికా కాలంలో 11 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని వృద్ధి చేశారనీ, ద్వితీయ ప్రణాళికాలంలో 82 లక్షల కిలోవాట్ల శక్తినీ, మూడవ ప్రణాళికా కాలంలో 88 లక్షల కిలోవాట్ల శక్తినీ వృద్ధిచేయ సంకల్పించారనీ తెలియచెప్పారు

"ఈ 850 లక్షల కిలోవాట్లలో హిమాలయాల్లో పుట్టిన అవకాశాలను చెప్పలేదనీ, బ్రహ్మపుత్ర ప్రాంతంలోనే మరో 850 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని పుట్టిస్తే అవకాశాలు వున్నాయని" కూడా శ్రీ హాయల్ అన్నారు సభకు కూపరి మెండింగ్ ఇంజనీరు శ్రీ టి కృష్ణస్వామి అధ్యక్షత వహించారు

ఐరాలలో యువతీ శిక్షణ శిబిరం

రంగాగ్రాం, ఏప్రిల్ 22 చిత్తూరు తాలూకా ఐరాల ఉన్నత పాఠశాలలో మే 10 నుంచి 31 వ తేదీ వరకు జిల్లా భారత్ సేవక్ సమాజ్ యువతీ శిక్షణ శిబిరం నిర్వహిస్తూందని సమావేశకర్త శ్రీమతి రాజగోపాల్ జాయండు ప్రకటిస్తూన్నారు. శిక్షణార్థినులు కనీసం అయిదవ ఫారమ్‌వరకు చదివి ఉండాలని దరఖాస్తులు మే 8 వ తేదీలోగా తమకు పంపాలని ఆయన సూచించారు

చిత్తూరులో తపోవనంలో మే 15 నుంచి జూన్ 5 వ తేదీవరకు పాథమిక పశువైద్య శిక్షణ శిబిరంకూడా జిల్లా భారత్ సేవక్ సమాజ్ నిర్వహించనున్నది. శ్రీ ఎల్కా శ్రీ రాములు అధ్యాపకులుగా ఉంటారు కనీసం ఎనిమిదవ తరగతిలేక మూడవఫారమ్ వరకు చదివినవారు చేరవచ్చు శిక్షణార్థులు మే 7 వ తేదీలోగా సమావేశకర్తకు తమ దరఖాస్తులు పంపవలసి ఉంటుంది.

దిగుమతిచేసే వస్త్రం ఎగుమతికి అనుమతి

బొంబాయి, ఏప్రిల్ 24: మన దేశానికి దిగుమతి అయ్యే నూలు వస్త్రాలను తిరిగి ఎగుమతి చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని, ఎగుమతి వ్యవహారాల జాయింట్ చీఫ్ కంట్రోలరు తెలియచేశారు. తిరిగి ఎగుమతి చేయడం వల్ల విదేశీమారకద్రవ్యంలో నష్టం కలగకుండా ఉండేందుకు గాను, వ్యాపారస్తులు తమ దరఖాస్తులలో దిగుమతి వస్తువుల ధరలను, ఎక్సైజు సుంకాన్ని, యఫ్ ఒ బి ధరలను తెలియచేయాలని ఈ ప్రకటనలో వివరించారు ఓడకు ఎక్కించే సరకునుబట్టి అనుమతులను ఇస్తారు.

నిరసపల్లిలో 100 పూరిళ్లు దగ్ధం

అనకాపల్లి, ఏప్రిల్ 22 తోటాడకు సమీపంగా ఉన్న నిరసపల్లి గ్రామంలో శుక్రవారం, తెల్లవారుజామున, ప్రమాదవశాత్తూ నిప్పు అంటుకొని, 100 పూరిళ్ళు తగులబడిపోయినవి పేద వ్యవసాయ కూలీ కుటుంబాలవారువి కాయలై తిండికి లేక అల్లాడుతున్నారు వారి సహాయార్థం ప్రభుత్వం వెంటనే తగు చర్యలు జరపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు (స్వ వి)

స్టేట్ మంత్రుల శాఖలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 శ్రీ మతి వయొలెట్ అల్వా ఇవాళ ఉపమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరు దేశీయాంగశాఖలో పని చేస్తారు

ఇకముందు శ్రీ డి సూలపీయాను నూనె గనులశాఖా మంత్రిగాను, శ్రీ నిత్యానందకనుంగాను వాణిజ్యశాఖా మంత్రిగాను, శ్రీ సుమాయాయ్ పాను పారిశ్రామికశాఖామంత్రిగాను వ్యవహరించాలని, మంత్రివర్గ కార్యాలయం ప్రకటించింది.

ఆంధ్ర తెలంగాణా ఉద్యోగుల జీతాలు

తేడాలు తొలగించలేరని ముఖ్యమంత్రి స్పష్టీకరణ

కర్నూలు, ఏప్రిల్ 24: ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వోద్యోగుల జీతభత్యములకు తెలంగాణా ప్రాంతం వారి జీతభత్యములతో సమానస్థాయికి నిర్ణయించే విషయం, ఇంకా పరిశీలించనే లేదని, ఇందుకు ప్రభుత్వ ఆర్థిక స్థితి సరియైనా కారణమని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు పురపాలక సభ్యులకు సమాధానమిస్తూ చెప్పారు.

పట్టణాభివృద్ధి పనులకు ప్రభుత్వం ధన సహాయం చేయాలని స్వాగత పత్రంలో పురపాలకులు ప్రస్తుతం ప్రభుత్వం అనేక ఆర్థిక చిక్కుల్లో వున్నదని అనకుండా కొన్ని పథకాలు ప్రభుత్వోద్యోగుల జీతాలే నిలిపి చేయవలసి రావచ్చని కూడా ఒక దశలో ప్రభుత్వం ఆందోళన చెందినదని, శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

కర్నూలులో మహిళా కళాశాల స్థాపన గురించి ఆలోచన విరమించుకోవడానికి కూడా ఇదే కారణమన్నారు అయితే చేరే ఎవరయినా బాధ్యత వహించడానికి ముందుకొస్తే సహాయ పడగల మన్నారు ప్రభుత్వం ధనవసూలు చేయాయించి, గ్రాంటు మంజూరు చేస్తుందని చెప్పారు వైద్య కళాశాల మాత్రం జూన్‌లో గాని జూలైలో గాని ప్రారంభం కాగలదని కోయిరా ఇచ్చారు.

నరసింహారెడ్డి నగర ప్రారంభోత్సవం

పురపాలక ఉద్యోగులలో తక్కువ జీతాలవారి కోసం నిర్మించిన నరసింహారెడ్డి నగరానికి నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి ప్రారంభం చేశారు ఈ పేట నిర్మాణానికి రు 224 వేల ఖర్చు యింది

తెలంగాణా వ్యవసాయ శాఖ పద్ధతుల మార్పు

వరంగల్లు, ఏప్రిల్ 22 ఆంధ్ర ప్రాంతంలో వ్యవసాయశాఖవారు అనుసరిస్తున్న పద్ధతులనే, తెలంగాణ ప్రాంతంలో కూడా అమలులో పెట్టడం అవసరమని, నిన్న ఇక్కడ జరిగిన ప్రాంతీయ వ్యవసాయశాఖాధికారుల సమావేశం నిర్ణయించినట్లు తెలుస్తూన్నది ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ బి కె నాయుడు, జాయింట్ డైరెక్టరు శ్రీ విశ్వేశ్వరరెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రాంతంలోలాగే తెలంగాణాలో సహకార ట్రాక్టర్లు కిరాయికి ఇచ్చే రేట్లు తగ్గించాలనీ, జిల్లా కేంద్రాలలో కాని, తాలూకా కేంద్రాలలో కాని శాలువు అయిదు ట్రాక్టర్లు నిలువ ఉంచడం అవసరమని, సమావేశంలో సూచనలు వచ్చినట్లు తెలుస్తున్నది

రెవెన్యూ, వ్యవసాయశాఖల ఉద్యోగులతోను, రైతుప్రతినిధులతోను జిల్లా సలహాసంఘాలు ఏర్పరచి, నీటిపారుదల సౌకర్యాలున్న ప్రాంతాలలో కాలం కలసి వెరిసే విషయంలోను, మూసే విషయంలోను వాటి సలహా పొందాలనే సూచన కూడా సమావేశంలో వచ్చినదని తెలుస్తున్నది. (స్వ వి)

సారా నేరానికి ఒకరి అరెస్టు

నుడివాడ, ఏప్రిల్ 23: పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్ బి ప్రసాదరావు పోలీసు సిబ్బందితో వచ్చి, ఏలూరు-కైకలూరు రోడ్డుమీద పీ వ తిప్పాపురం గ్రామమంచి కావడిలో రెండు జాడీలలో సారా తీసుకొని వస్తున్న ఒక వ్యక్తిని అరెస్టుచేసి, సారా స్వాధీనపరచుకొన్నారు. (స్వ వి)

నిరాయుధీకరణ: అణ్వస్త్ర నిషేధం

వేరుచేయటం కష్టమని డల్లెస్ అభిప్రాయం

వాషింగ్టన్, ఏప్రిల్ 23 నిరాయుధీకరణ నుంచి అణ్వస్త్ర నిషేధాన్ని వేరు చేయటం కష్టమని తాను భావిస్తున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ చెప్పారు.

అయితే ఇది శాశ్వతంగా అసాధ్యమని చెప్పటం తనకు యిష్టం లేదనీ, యీ అంశం పై మూర్ఖంగా వాదించటం కూడా తన అభిమతం కాదనీ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ డల్లెస్ తెలియచేశారు.

బాగ్దాదులను నిలుపుకోలేని ప్రభుత్వంతో వ్యవహరించటం, అమెరికాకు పెద్ద చిక్కుగా ఉన్నదని కూడా వారన్నారు

అణ్వస్త్ర పరీక్షలు కొనసాగితే పశ్చిమ యిబ్బందులు దృష్ట్యా యీ సమస్యను పరిశీలించటం అవసరం

"శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం, యీ అణ్వస్త్ర ప్రయోగాలవల్ల పెద్ద విపత్తు పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నట్లు కనిపించదు కాబట్టి యీ అణ్వస్త్ర ప్రయోగాలకు కొదని, యింతకంటే మిక్కిలి తీవ్రతరమైన ప్రమాదానికి తల ఒగ్గటం బాధ్యతగా కాదు అయితే ముందు ముందు శాస్త్రజ్ఞుల యీ విషయమై మరో విధమైన అభిప్రాయం ప్రకటించే పక్షంలో తదను గుణంగా అమెరికా తన వైఖరిని మార్చుకుంటుంది" అని శ్రీ డల్లెస్ తెలియచేశారు.

ఉపాధ్యాయులకు వేసవి జీతాలు

ముందుగా చెల్లించే పద్ధతి రద్దు

హైదరాబాదు, ఏప్రిల్ 24: — తెలంగాణా ప్రాంతంలో ఉపాధ్యాయులకు తేదీ ఏప్రిల్, మే నెలల జీతాలు ముందుగానే చెల్లిస్తూ వస్తున్న పద్ధతి వచ్చే ఏడాది నుంచి రద్దుకావచ్చని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, నిన్న ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు ఈపద్ధతి ఆంధ్రలోగాని మద్రాసులోగాని అమలులో లేదన్నారు.

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సుమనాబాయ్ స్వాగతమిస్తూ తగినంతమంది ఉపాధ్యాయులు లేక పాఠశాగ్రిలభించక తమ పాఠశాల ఎక్కువ అభివృద్ధి సాధించలేకపోతోందన్నారు.

పాఠశాల ఇంతవరకు సాధించిన అభివృద్ధిని మంత్రి ప్రశంసించారు. పిల్లలు వినోద ప్రదర్శనలు చేశారు.

అఖిల భారత రచయితల మహాసభ

అలహాబాద్, ఏప్రిల్ 24: అఖిల భారత రచయితల మహాసభ ఇక్కడ మే నెల 8వ తేదీ నుంచి మూడురోజుల పాటు జరుగుతుందని అలహాబాద్ హిందీ రచయితల సంఘం ప్రకటించింది ఈ సభకు ప్రముఖ నవలా రచయిత శ్రీ శివాశంకర్ పిళ్లై అధ్యక్షత వహిస్తారు వివిధ భాషలకు చెందిన 70 మంది రచయితలు ఈ సభలో పాల్గొంటారు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(స్థాపితం: 1919)
హెడ్ ఆఫీసు, అపోలోవీధి, ఫోర్ట్, బొంబాయి-1
మద్రాసు ఆఫీసు: శ్రీ వెంబుదాస్‌వీధి మద్రాసు
మా క్యుములెటివ్ డిపాజిట్ స్కీము
మీరు నెలసరి జాయిదాలలో సులభముగా పొదుపు నిల్వచేసికొనుటకు, దానిపై 4% చక్రవడ్డీ గడించుటకు సహాయపడును
ఎఫ్ కె ఎఫ్ నారిమన్, జనరల్ మేనేజర్

'అనాసిన్'
నాలుగు మందులు గలది వైద్యుని ఔషధయోగమువంటిది
1 క్వినైన్ సల్ఫేట్ 2 ఫినాసిటిన్
3 కఫీన్ 4 అసిటిల్‌సాలిసిలిక్ ఏసిడ్
అనాసిన్ — గొప్ప బాధావారణి — నైజాయికంగా కూర్చుండిన బాధనుమండుచు గలిగియున్నది అని పరమయోగ్యసాధనము అందు వ యుక్తదర్శన జరిపి తంపావ్యుల జలుబు జ్వరము దంతపోటు, కండ పోట్లనుండి తూర్గిగ, మరియుకనైక శీఘ్రవిముక్తి గలిగించును బాధావారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునది మరేదీ లేదు పేటెంటుకు అనాసిన్ కంటె అతిసురక్షితమైనది మరేదీ లేదు అవసరమందు కొనుడు! అనాసిన్ వైద్యుని కొనరయోగము వంటిది అది గుండెకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగి దక్క అనాసిన్ అనేకాది జనంకు బాధావారణ ఎందుకనగా ప్రతివాడును అనాసిన్ ను కొనగలడు
ఒక స్ట్రిప్ ధర 2 అణాలు మాత్రమే.
నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు
WILL NOT UPSET THE STOMACH
DOES NOT HARM THE HEART
ANACIN
NEW YORK, U.S.A.

గంటల పంచాంగం

శ్రీ హేవిళంబనామ సౌర చైత్ర బహు శుక్ల ద్వాదశి 1957 సం॥ ఏప్రిల్ 26 శుక్రవారం
శుక్ల ద్వాదశి రా 2-22 మీ॥ భా 19-8 తర్వాత రా 5-06 ల.
బహు త్రయోదశి ఏప్రిల్ 27 శనివారం
శుక్ల త్రయోదశి రా 4 0 ఉ॥ భా 21-19 తే॥ తర్వాత 7 31 వ.

ఆంధ్రపత్రిక

ప్రతిరోజు ఉదయం ప్రచురణ
కడపటి వార్తలతో సహా సమగ్ర సమాచారం కలిగిన పత్రికగా ప్రజాదరణ పొందుటకు
కడపటి వార్తలకు కడపటివార్త కడపటివార్త (మహాభారతము)

శ్రీ హేవిళంబనామ సౌర చైత్ర బహు శుక్ల ద్వాదశి
శుక్రవారం

గోదావరిపై వంతెన

భద్రాచలంవద్ద గోదావరికి వారధికట్టే విషయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చాలా పట్టుదలగా వున్నారు. వారధి నిర్మాణానికి ఖర్చు ఎంతయినా, కేంద్రప్రభుత్వం అప్పుగానే అయినా ఆర్థిక సహాయం చేస్తే వీలైనంత శీఘ్రంగా వంతెన నిర్మాణాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి అత్రంగా వున్నారు. 79 లక్షల రూపాయిలతో వంతెనను నిర్మించవచ్చునని రాష్ట్రఉద్యోగులు అంచనా వేశారు. ఈ ఖర్చులో కేంద్రప్రభుత్వం సగంభరింపవచ్చును. మిగతా ముత్తాన్ని రాష్ట్రప్రభుత్వానికి అప్పుగా ఇవ్వవచ్చును. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు వంతెన నిర్మాణంగురించి రవాణాదారుల శాఖా మంత్రితోనూ ఇతర అధికారులతోనూ చర్చించారు. అయితే మాసాల్లో వంతెన నిర్మాణ స్థలానికి సంబంధించిన పరిశోధనలు పూర్తికానున్నవి. ఈ వంతెన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నది. ఇటీవల జరిగిన ఘోరప్రమాదానికి ప్రభుత్వం ఎంత ఆందోళనచెందినదీ, ఇందువల్ల స్పష్టమౌతున్నది. వంతెన నిర్మాణం పూర్తి అయ్యేవరకూ ప్రభుత్వం పట్టుదలతో పనిచేయగలదని ఆశింపవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌ను రెండు మూడు ప్రాంతాలుగా విభాగిస్తున్న పెద్ద నదులు గోదావరి, కృష్ణ. ఈ రెండు నదులమీదా అవకాశమున్న ప్రదేశాల్లో, అవసరమున్న ప్రాంతాల్లో వంతెనలను నిర్మించేవరకూ రాకపోకల సౌకర్యాలు వృద్ధిగావు వాల్టేరు-హైదరాబాద్‌ల ముఖ్య కొత్త రైలుమార్గాన్ని నిర్మించాలని చాలాకాలంగా అందోళన జరుగుచున్నది. హైద్రాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం, ఈ రైలుమార్గ పత్వరని నిర్మాణం అత్యంతావశ్యకమైనది. భద్రాచలంవద్ద గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించదలచిన రోడ్డు వంతెన, రైలువంతెనగాకూడా వినియోగపడవచ్చును. కనుక కేంద్రప్రభుత్వము ముందుచూపుతో దూరాలోచనతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించవలసి వుంటుంది. హైద్రాబాద్ - వాల్టేరు రైలుమార్గ నిర్మాణాన్ని ఎంతో కాలం వాయిదావేయడం సాధ్యంగాదు. ఆంధ్రప్రదేశ్‌లోని మన్యప్రాంత అభివృద్ధికోసగా రాష్ట్రంలో వ్యాపారం వృద్ధి చెందడానికి, ఎగుమతి దిగుమతి వ్యాపారానికి తగిన ప్రోత్సాహం లభించడానికి రాజధాని అయిన హైద్రాబాద్‌కు ప్రధానరేవు అయిన విశాఖపట్నానికి సదాసన్నిహితమైన, రాకపోకల సౌకర్యాలు వృద్ధిగావడం అవసరం.

అయితే వాల్టేరు-హైద్రాబాద్‌లను కలిపే రైలుమార్గం కాజీపేటనుంచి ఇచ్చంపల్లి మీదుగా ఏర్పాటుకావాలనే ప్రతిపాదన ఇదివరకే పరిశీలనలో వున్నది. కనుక గోదావరిపై భద్రాచలంవద్ద రోడ్డు, రైలు వంతెలను కలిపి నిర్మించే ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం సానుభూతితో పరిశీలింపకపోవచ్చును. కాని గోదావరికి దక్షిణప్రాంతంలో రాకపోకల సౌకర్యాలు చాలా తక్కువగా వున్నవి. కాజీపేటనుంచి వాల్టేరుకు వేసే రైలుమార్గం రెండు వందల యాభైమైళ్ళ లోపుగానే వుండవచ్చును. హైద్రాబాద్‌నుంచి భద్రాచలంమీదుగా వాల్టేరుకు వేసే మార్గం మూడు వందల యాభైమైళ్ళు వుండవచ్చును. కాని ఈ రైలుమార్గం ఎక్కువ ప్రయోజనకరంగానూ, లాభదాయకంగానూ వుండవచ్చును.

వీటన్నింటినీ పూర్వభావంగా విచారించి, కేంద్రప్రభుత్వం ఇంతలో ఒక నిర్ణయానికి రాలేకపోవచ్చును. అందువల్ల రాష్ట్రప్రభుత్వం ముందుగా రైలుమార్గాన్ని ఏర్పరచడానికి వీలుగా ఈ వంతెన నిర్మాణాన్ని సాగించడం మంచిది. అప్పుడు వంతెన నిర్మాణానికి ఇప్పటి అంచనాలను మించి ఖర్చు కావచ్చును. అయినప్పటికిని ఆ దృష్టితోనే తువ్వవహారాన్ని పరిశీలించి రాష్ట్రఉద్యోగులు ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించడం అవసరం. కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని కాలహరణం లేకుండా పరిశీలించి వంతెన సత్వర నిర్మాణానికి అన్ని విధాలా తోడ్పడగలరని విశ్వసిస్తున్నాము.

పాక్ పార్లమెంటు హక్కుల విచారణ

హాజరుకు అమెరికా రాయబారి నిరాకృతి

కరాచీ, ఏప్రిల్ 28 : పాకిస్తాన్ పార్లమెంటు హక్కుల సంఘం ముందు హాజరుకావటానికి అమెరికా రాయబారి శ్రీ భూతేకి హిర్డ్రిక్ నిరాకరించారని సమ్మకమైనపార్లమెంటు వర్గాలవారు తెలియజేశారు.

విదేశ ఇతిహాసలలో పార్లమెంటు సభ్యులు ఒకరిని విమర్శించటం వల్ల అది పార్లమెంటు హక్కులకు భంగం అనీ, యీకారణంచేత యీసంఘం ముందు హాజరు గావలసి పార్లమెంటు హక్కుల సంఘం పిలిచి కోరింది.

క్వెట్టా సమావేశంలో శ్రీ హిర్డ్రిక్ విమర్శకు గురుఅయిన మిస్టర్ ఇక్బాల్ కరుద్దీన్ గూడా హాజరుకావాలని యీ సంఘం కోరింది. శ్రీ ఇక్బాల్‌కరుద్దీన్ హాజరై యీసంఘం ముందు వాంగ్మూలం యిచ్చారు."

శ్రీ ఇక్బాల్‌కరుద్దీన్ యిచ్చిన పార్లమెంటులో సభ్యుల హక్కుల విషయమై ప్రస్తావిస్తూ, శ్రీ హిర్డ్రిక్ నిరాకరణ పార్లమెంటుకు తీరని అవమానమని అన్నారు.

దీనిపై న్యాయశాఖ మంత్రి సర్దార్ ఔరంగ్‌జేబ్ ఖాన్ మాట్లాడుతూ, శ్రీ ఇక్బాల్‌కరుద్దీన్ స్వయంగా యీ హక్కులకు విరుద్ధంగా ప్రవర్తించారనీ, యీసంఘం ముందు హాజరు కావలసినదిగా శ్రీ హిర్డ్రిక్‌కు కోరవలసి వస్తుందని చెప్పారు.

దీనిపై శ్రీ ఇక్బాల్‌కరుద్దీన్, విదేశాంగ మంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్‌లు 'స్వయంగా' అంటే 'స్వయంగా' అని తెలియజేయవలసిన్నదు మియాన్ మహమ్మద్ ప్రభుత్వంగా న్ని గ్రంథస్థం చేయవలసిన అవసరం లేదని శ్రీ నూన్ అంటే వారి "నూన్ ప్రలాపాలను (నాన్‌సెన్స్)కు పాకిస్తాన్ ఎంతకాలం సహిస్తుందో?" అని తీవ్రంగా ఎదుర్కొన్నారు. దీనికి సమాధానంగా శ్రీ ఇక్బాల్ కరుద్దీన్ తన చేతనాలో తీరని కళంకం" అని శ్రీ నూన్ అన్నారు. మీ యూనిఫాం హోదా తుడుచుకోండి, "80 వంతన్నకాలు పూజ్యమైనవానికి బంటుపని నీకేమిటి?" అని తిరుగు సమాధానం యిచ్చారు.

విజయవాడలో ఐండ్లపన్ను వసూలు

నిలుపుచేయాలని హైకోర్టు ఉత్తరువు

విజయవాడ, ఏప్రిల్ 30 : విజయవాడలో ఇటీవల ఇండ్ల పన్ను నిర్ణయం పై హైకోర్టులో పట్టణపన్ను చెల్లింపు దారుల సంఘం కార్యదర్శి శ్రీ సుంకపాక మహమంతిరావు దాఖలుచేసిన పరభాగస్తులు, న్యాయమూర్తి శ్రీ భీమశంకరం ప్రకటించుటకని, వసూళ్ళు ఇరవకార్యకలాపాలు తాత్కాలికంగా నిలుపు చేయాలని పురపాలక సంఘాన్ని ఆదేశించారు.

కొత్త కార్మిక సంఘాలు

హైదరాబాదు, ఏప్రిల్ 24 : వాల్టేరులోని రైల్వే కాగజ్ నగర్ కార్మికులు సంఘం రిజిస్టరైనది. దీనికి అధ్యక్షుడు శ్రీ బి. యం ఎ వరసింగరావు, కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనారాయణ.

సహకార ముద్రణాలయ సిబ్బంది సంఘంకూడా రిజిస్టరైనది. దీనికి అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మీనారాయణ, కార్యదర్శి శ్రీ ఆర్. వెంటయ్య.

ఉన్నతోద్యోగాలకు సాంకేతిక విద్య అర్హత

హైదరాబాదు, ఏప్రిల్ 24 : విశ్వవిద్యాలయాల డిగ్రీలతోపాటు సాంకేతిక విద్యామండలి డిప్లొమాలను కూడా గుర్తించడానికి వీలుగా ఐ ఎ ఎస్ పోటీ పరీక్షల నియంత్రణలను యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌తో సంప్రతించిన మీదట కేంద్రప్రభుత్వం సవరించింది.

రంజాన్‌లో దుకాణాల చట్టం వర్తించదు

హైదరాబాదు, ఏప్రిల్ 25 : రంజాన్ పండుగ సందర్భంలో హైదరాబాదు దుకాణాల చట్టం లోని కొన్ని నిబంధనలను ఈనెల 19నుంచి వచ్చే నెల 2 వరకు అనగా నెల 14వ్ తేదీ పాటు అమలు చేయనవసరం లేకుండా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈ చట్టం అమలులో వున్న ప్రాంతాలకే ఇది వర్తిస్తుంది. మినహాయించిన సెక్షన్లు ఇవి 9, 10, 14, 15, ఇంకా 7వ సెక్షన్‌లోని మొదటి నిబంధన 11, 18, సెక్షన్ మొదటి నిబంధనలు.

వీటినన్నిటినీ చట్టంలో పుట్టకొనరించినట్లు అదనపు పనికి అదనంగా జీతం ఇవ్వాలి. ఈ సుధ్యకాలంలో ఏరయినా సెలవులు వస్తే వీటిని తరువాత అనగా 30 రోజులలోగా ఉపయోగించుకోనివ్వాలి.

పండ్యాలలో చిత్రకళా ప్రదర్శన

పండ్యాల ఏప్రిల్ 24 : మహాత్మాభ్యుదయ సమితియాజమాన్యాన ఫిబ్రవరి నెల రెండవ వారంలో చిత్రకళా ప్రదర్శనం జరుగుతుందనీ, ప్రదర్శనకు చిత్రాలు పంపదలచినవారు నిర్ణయించిన నామూరు ప్రాంతాలనీ సమితి కార్యదర్శి శ్రీ ఎం. ఓన్నూరయ్య ప్రకటించారు (కార్యదర్శి, మహాత్మాభ్యుదయ సమితి, 27128 పోస్టు, పండ్యాల)

బొంబయిలో మూడు కాంగ్రెస్ సంఘాలు

పాటిల్ సూచనకు ధేబర్ అంగీకారం

బొంబాయి, ఏప్రిల్ 24 — బొంబాయి, గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలను విడివిడిగానే ఉంచి, మహారాష్ట్ర, విదర్భ, బొంబాయి, మరాఠ్వాడా ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలను ఏకంచేయాలనీ యీ మూడింటినీ ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘంగా రూపొందించేందుకు కొంత వ్యవధియిచ్చి, తరువాత ఒక అనుసంధాన సంఘాన్ని నియమించవలసి కాంగ్రెసు అధ్యక్షులకు శ్రీ యస్ కే పాటిల్ సూచించారు. ఇందుకు శ్రీ ఢేబర్ అంగీకరించారనీ అయితే తమూబవ యింకా ప్రారంభదశలోనే ఉన్నదనీ శ్రీ పాటిల్ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘ సమావేశంలో తెలిపారు. బొంబాయిలోని ఆరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల ప్రతినిధులూ రెండు మూడు జిల్లాలలో సమావేశమై ప్రదేశ్ కాంగ్రెసుల ఏకీకరణ గురించి చర్చిస్తారు.

నీటిపారుదల మహత్యం

నెహ్రూ చెప్పాక తెలిసింది

తమకు ఇచ్చిన నీటి పారుదల, విద్యుత్ శాఖ అంత ఉత్తేజకరమైనదని కొత్త మొట్టలో అనుకున్నారనీ, కాని కనుక్కొన్న శాఖ జీవంలోని కోట్లాది కర్షకుల అభివృద్ధికి మూలమైనదనీ, అత్యంత ఉత్తేజకరమైనదనీ ప్రధాని నెహ్రూతో మాట్లాడిన అనంతరం తెలిసిందని ప్రముఖ వ్యాపారస్తుడు ఆనందలాల్ బి మెహతా ఇచ్చిన విందులో శ్రీ పాటిల్ తెలిపారు తమ జీవితంలో అధికకాలం పట్టణాలలోనే గడిపినా, ఇప్పుడు తాను గ్రామీణాభివృద్ధికి బాధ్యతనవహిస్తున్నారన్నారు ఏలే, ప్రస్తుతం తమదృష్టి గ్రామీణ ప్రజలవైపే తిరిగినా, తమ నూతన కర్తవ్య నిర్వహణలో బొంబాయి నగరాన్ని కేంద్రంగా ఉంచుతామన్నారు.

దారిద్ర్య నిర్మూలనకు ప్రజా సహకారం

కడప సభలో గోపాలరెడ్డి విజ్ఞప్తి

కడప, ఏప్రిల్ 24 : "అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా అమలు పరచడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని కాని ప్రజాభాగస్వామ్యం అనుకున్నంత శీఘ్రంగా కాకపోవడం ఉన్నది. ప్రజలు నిరాశకు, నిర్వీర్యతకు లోనవకుండా ప్రభుత్వంతో సహకరించి కృషిచేసినట్లయితే దారిద్ర్యం నిర్మూలించడం సాధ్యం కాగలదు" అని కడప జిల్లా ఇక్కడ బస్ స్టాండులో జరిగిన బహిరంగసభలో ఆర్థికశాఖామంత్రి శ్రీ నెజవాన గోపాలరెడ్డి తెలిపారు.

జిల్లా కాంగ్రెసు సంఘ యాజమాన్యాన జరిగిన ఈ బహిరంగ సభకు కాసనసభ్యుడు, స్థానిక పురపాలకసంఘాధ్యక్షుడుఅయిన శ్రీ మహమ్మద్ రహంతుల్లా అధ్యక్షత వహించారు. లోక్ సభకు ఎన్నిక అయిన శ్రీ పి. రామిరెడ్డి ప్రజలకు తన కృతజ్ఞత తెలియజేస్తూ యాభైవ్ శ్రీతో ప్రజలకు పేదరికంతగ్గించి కృషిచేయగలనని తెలిపారు.

శ్రీ గోపాలరెడ్డి ఇంకా ఇలా తెలిపారు: "ఇటీవల ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయం ప్రజలకు కాంగ్రెసుపట్ల వున్న విశ్వాసానికి అద్దంపట్టినట్లు కనిపిస్తుంది. ఈ రాష్ట్రమూ ప్రజలలో సైద్ధాంతిక అభివృద్ధి పెంచడానికి కృషిచేయగలదని తెలిపారు.

శ్రీ గోపాలరెడ్డి ఇంకా ఇలా తెలిపారు: "ఇటీవల ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయం ప్రజలకు కాంగ్రెసుపట్లవున్న విశ్వాసానికి అద్దంపట్టినట్లు కనిపిస్తుంది. ఈ రాష్ట్రమూ ప్రజలలో సైద్ధాంతిక అభివృద్ధి పెంచడానికి కృషిచేయగలదని తెలిపారు.

"ఈ జిల్లా ప్రజలలో సైద్ధాంతిక అభివృద్ధి అధికంగా ఉన్నది. ఇది అభివృద్ధి నిరోధించే ప్రయత్నం ఉన్నది. కాంగ్రెసుపట్ల అనంతరెడ్డి కాక స్వతంత్ర సమర్థకులైనవారు కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ సుంకపాక మహమంతిరావు దాఖలుచేసిన పరభాగస్తులు, న్యాయమూర్తి శ్రీ భీమశంకరం ప్రకటించుటకని, వసూళ్ళు ఇరవకార్యకలాపాలు తాత్కాలికంగా నిలుపు చేయాలని పురపాలక సంఘాన్ని ఆదేశించారు.

"మనకు కాగజనగర్ లభించిన జాతి ద్రవ్యం విమర్శించడం సులభసాధ్యమైన కార్యంకాదు కృష్ణ బిట్టియంతో, పరస్పర సహకారంతో ప్రజలు, ప్రభుత్వం కృషిచేస్తే ఇది సాధ్యం అవుతుంది. ఇంతకు ప్రజలు అందరు కలగణ కట్టుబాటుపడక ఉన్నది. అవసరమైతే శాస్త్రీయంచేయడానికి సంసిద్ధంగా ఉంటారి."

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వాగిరెడ్డి వందన సమర్పణ చేశారు (స్వ వి)

తర్లూరు రంగనాయక స్వామి ఉత్సవాలు

నందికొట్కూరు, ఏప్రిల్ 28 : తర్లూరు రంగనాయకస్వామి ఉత్సవాలు ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ వైభవంగా జరిగాయి.

ఉత్సవాలను పురస్కరించుకుని ఆరోగ్య, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖల వారు ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్ రంగనాథాచార్యులు, వ్యవసాయ శాఖాధికారి శ్రీ బి. రామకృష్ణారావుగారు వీటిని నిర్వహించారు.

పశుప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. కరెక్టు అంతరంగిక ఇలహాశాఖకు, ఉత్తమ జాతి పశువులకు, ప్రదర్శించిన వారికి బహుమానాలు పంచిపెట్టారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పి. కాశు కృష్ణారెడ్డి, జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ అనిల్ బేగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ తిమ్మరాజు ప్రసంగించారు. పశు వైద్యశాఖాధికారి డా॥ ఎ. లక్ష్మణశాస్త్రి కంటక సమర్పణం చేశారు.

తర్లూరు పంచాయతీ సంఘం ఉత్సవసందర్భంలో వచ్చిన వేలాది ప్రజలకు సౌకర్యాలు కలిగించేందుకు, ప్రదర్శనలలో బహుమానాలు పంచిపెట్టేందుకు సుమారు రు 1500 వెచ్చించింది. ప్రముఖులు ఎం సుబ్బారెడ్డి, పి సుబ్బారెడ్డి మంచి నీటి సరఫరా వసతులు కల్పించారు.

సంస్థలపై ప్రాబల్యం సాధించే వ్యాపారనీతి

అరికట్టడానికి ప్రభుత్వచర్య

లోంబాయి, ఏప్రిల్ 24 : వ్యాపార సంస్థలపై పెత్తనం సంపాదించేందుకు వాటాలను కొనాలనే ఉద్దేశ్యముతో కొన్ని బ్యాంకులను మంజూరుచేయరాదని విధిత వ్యాపారులకు రిజర్వు బ్యాంకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తోంది. ముఖ్యమైన పారిశ్రామిక, వాణిజ్యాలకు తన ప్రోత్సాహం తగుమేరకు అందజేయడానికి ప్రోత్సాహం ఇచ్చే ఋణాలు నిలుపుకొనవని, అందువల్ల ఋణ పథకాన్నుసరించి ప్రధానంగా పేర్కొన్నారు. ఇలా ఇచ్చే ఋణాల వల్ల కేరళలో ఉన్నత అభివృద్ధికి అవకాశం ఉండదని తెలిపారు. ఇలాంటి ఋణాలను ఎంత మాత్రం ఇచ్చే విలువేదని హెచ్చరిస్తూ ఉత్పత్తి కార్యక్రమాలకు మరియు కేంద్ర కుటీరపరిశ్రమలకు వాటాలపై అప్పుల ఏయ కక్కువ వడ్డీ రిజర్వు బ్యాంకు తెలియజేసింది.

దేశాభ్యుదయానికి గ్రంథాలయాలు

సత్తెనపల్లిలో ఉత్సవం

సత్తెనపల్లి, ఏప్రిల్ 24 : "జ్ఞానాభివృద్ధియందాను, సాంస్కృతికంగాను పురోగమించాలంటే గ్రంథాలయాలను అభివృద్ధిపరచటం అవసరం. ఉన్నతవంతులైన యువకులు ఇందుకు తగిన కృషిచేయవలసి ఉన్నది" అని కాపట పట్టణం శ్రీ బాపిలాల గోపాలకృష్ణయ్య తన 80 వ పేడిన ప్రారంభమైన పట్టణ గ్రంథాలయం కృతజ్ఞతా కార్యక్రమ సభలో ప్రకటించారు అన్నారు.

సభకు శ్రీ గాదిరెడ్డి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. ఉత్సవం రెండు రోజులపాటు జరిగినది.

మొదటిరోజు ఉదయం 500 మంది విద్యార్థులు, పురప్రముఖులు పాండు కార్యాలయానికి ఊరేగింపు జరిపారు. గ్రంథాలయ భవనంలో శ్రీ గోపాలకృష్ణయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శ్రీ కరభయ్య పాండవకోట్ల పాఠశాలలో ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను, గ్రంథ ప్రదర్శనను కమిషనర్ శ్రీ ఎం. వి. సుబ్బారావు ప్రారంభోత్సవం జరిపారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ సుంకు తిరిపతి వెంకట్రావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కె సుబ్రహ్మణ్యం, వి. హనుమంతరావు ప్రభృతులు ప్రదర్శనలనుగూర్చి మాటలాడారు.

మధ్యాహ్నం కార్యక్రమం శ్రీ ఎ తిరుపతయ్య పోతులు బాపట్ల స్వర కచేరితో ప్రారంభమైంది. సభకు శ్రీ పాలి సర్వోత్తమరావు అధ్యక్షత వహించారు. శ్రీ మాడల వీరభద్రరావు గ్రంథాలయ ఉద్యమ చరిత్రను, కా బా కా లో ని గ్రంథాలయాల పరిస్థితిని వివరించారు. గ్రంథాలయం నిర్వహణలో శ్రీ ఎం మధుసూదనరావు వారికి తోడ్పడ్డారని శ్రీ యుతులు వి. రాధాకృష్ణమూర్తి, బాగేశ్వరరావు, శ్రీమతి రాధమ్మ మాట్లాడారు.

రాత్రి పైభాగాన ప్రదర్శనలు జరిగాయి. జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ మూలకాండయ్య వాటికి ప్రారంభోత్సవం జరుపుతూ "సాంఘికాభివృద్ధికి బలిక కళలు" ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రదర్శన కార్యక్రమాలకు శ్రీ పాలి అధ్యక్షత వహించారు. "జ్యోతి ఆర్ట్ క్లబ్ వారి" "శ్రీమాన్ లక్ష్మీనాథ్" బుర్రకథ, "పాపపమ్మ తపస్సిద్ధాంతం" విద్యార్థినులు "గారడి బుడ్డి" బుర్రకథ, పాపాయి ఉన్నత పాఠశాల విద్యార్థినులు "దొరలపాస్యం" నిర్వహించారు. కె కాశి నాటకబృందంవారు కృష్ణగోపికాలాపం, శివపాత్రధారులవృత్తిం, పాముల పాట, భరతనాట్యం ప్రదర్శించారు. శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు అష్టపదులు పాడారు. శ్రీ పి. జగన్నాథరావు కంకణసమర్పణం చేశారు.

కొండవీడు రోజున శ్రీమతి పద్మావతమ్మగారు అధ్యక్షతన గ్రంథాలయ నిర్వహణ సభ్యులు, అభిమానుల సమావేశం జరుగుతుంది. శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, పాలిలాల గోపాలకృష్ణయ్య, మాడల వీరభద్రరావు, పాలి కృష్ణమూర్తి పాల్గొని గ్రంథాలయం అభివృద్ధికి సలహాలిచ్చారు. శ్రీ యతులు చలపతిరావు, పి. లక్ష్మణరావు, మధుసూదనరావు గ్రంథాలయాల నిర్వహణలో ఎదుర్కొనవలసిన సమస్యలను వివరించారు.

గ్రంథాలయ కార్యకర్తలకు శ్రీయుతులు వి. వెంకటేశ్వర, ఎన్ శ్రీనివాసరావు సత్కారం చేసారు. (స్వ వి)

అల్పాదాయాల వారికి గృహ వసతి

(1 వ పేజీ తరువాయి)

పరిశీలించారు. వీరు ఇంతకుపూర్వం లాంబాయి, ఢిల్లీ, కలకత్తా ఇతర మరికొన్ని పెద్దపట్టణాలకు వెళ్ళికన్నారు. భారతప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనాలు శ్రీ కే. వి. పటేల్ బాయిరక్షణకు వచ్చిన తమ్ముళ్ళకాన్ని కాశ్మీర్ ప్రభుత్వ ఉద్యోగులు మనకాశ్మీరు శ్రీ పిన్ చూపించారు. వీరు ఇక్కడ నుండి లెంగపోయారు, మదరాసు మొదలైన తమ బృందంలో ఆంధ్రప్రదేశ్ కలకత్తా పట్టణ నిర్మాణ సంయుక్త డైరెక్టరు శ్రీ వెంకటరమణారెడ్డి మనకాభివృద్ధి సంఘం సూపరింటెండెంట్ ఇంజనీరుగా అంతరంగిక సహాయకుడు శ్రీ టి ఎస్ పాండు వున్నారు.

మనకాన్ని చూడటానికి వచ్చిన కమ్యూనిస్టు ఇక్కడ కృషివాణ్యాణం విషయంలో జరుగుతున్న కృషిని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ పట్టణ నిర్మాణ డైరెక్టరు ప్రచురించిన వివరణ పుస్తకాలను తన పరిశీలనా ఉద్యోగి బృందానికి ఇచ్చారు.

కాశ్మీరుపై అరబ్ రాజ్యమండలి చర్చ

పాకిస్తాన్ మద్దతుకోసం ఇరాక్ వ్యర్థప్రయత్నం

కైరో, ఏప్రిల్ 24 : కాశ్మీర్ వివాదంలో అరబ్ రాజ్యమండలి పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించాలన్న ఇరాక్ ప్రతిపాదనపై యీ మండలి కాబినేటు సంఘం, ఏలాంటి నిర్ణయంగూడా చేయలేదు.

ఇరాక్ ఈ ప్రతిపాదనపై నిర్ణయం చేసే అంతాన్ని అటూ అరబ్ ప్రభుత్వాలపరిశీలిచేట్టుటానికి యీ సంఘం అంగీకరించింది.

అరబ్ ప్రభుత్వాలు చాలావరకు, పశ్చిమ పైనిక కూటాలకు ప్రతిఘటిస్తున్న కారణంగా, ఇరాక్ ప్రతిపాదనకు అంగీకరించకపోవచ్చని అరబ్ లీగ్ వాణకులు తెలియజేశారు. మొన్నటివరకు, గ్రంథ ప్రదర్శనకు కమాండర్ శ్రీ ఎం. వి. సుబ్బారావు ప్రారంభోత్సవం జరిపారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సుంకు తిరిపతి వెంకట్రావు పరిచయానికి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కె సుబ్రహ్మణ్యం, వి. హనుమంతరావు ప్రభృతులు ప్రదర్శనలనుగూర్చి మాటలాడారు.

మధ్యాహ్నం కార్యక్రమం శ్రీ ఎ తిరుపతయ్య పోతులు బాపట్ల స్వర కచేరితో ప్రారంభమైంది. సభకు శ్రీ పాలి సర్వోత్తమరావు అధ్యక్షత వహించారు. శ్రీ మాడల వీరభద్రరావు గ్రంథాలయ ఉద్యమ చరిత్రను, కా బా కా లో ని గ్రంథాలయాల పరిస్థితిని వివరించారు. గ్రంథాలయం నిర్వహణలో శ్రీ ఎం మధుసూదనరావు వారికి తోడ్పడ్డారని శ్రీ యుతులు వి. రాధాకృష్ణమూర్తి, బాగేశ్వరరావు, శ్రీమతి రాధమ్మ మాట్లాడారు.

రాత్రి పైభాగాన ప్రదర్శనలు జరిగాయి. జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ మూలకాండయ్య వాటికి ప్రారంభోత్సవం జరుపుతూ "సాంఘికాభివృద్ధికి బలిక కళలు" ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రదర్శన కార్యక్రమాలకు శ్రీ పాలి అధ్యక్షత వహించారు. "జ్యోతి ఆర్ట్ క్లబ్ వారి" "శ్రీమాన్ లక్ష్మీనాథ్" బుర్రకథ, "పాపపమ్మ తపస్సిద్ధాంతం" విద్యార్థినులు "గారడి బుడ్డి" బుర్రకథ, పాపాయి ఉన్నత పాఠశాల విద్యార్థినులు "దొరలపాస్యం" నిర్వహించారు. కె కాశి నాటకబృందంవారు కృష్ణగోపికాలాపం, శివపాత్రధారులవృత్తిం, పాముల పాట, భరతనాట్యం ప్రదర్శించారు. శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు అష్టపదులు పాడారు. శ్రీ పి. జగన్నాథరావు కంకణసమర్పణం చేశారు.

కొండవీడు రోజున శ్రీమతి పద్మావతమ్మగారు అధ్యక్షతన గ్రంథాలయ నిర్వహణ సభ్యులు, అభిమానుల సమావేశం జరుగుతుంది. శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, పాలిలాల గోపాలకృష్ణయ్య, మాడల వీరభద్రరావు, పాలి కృష్ణమూర్తి పాల్గొని గ్రంథాలయం అభివృద్ధికి సలహాలిచ్చారు. శ్రీ యతులు చలపతిరావు, పి. లక్ష్మణరావు, మధుసూదనరావు గ్రంథాలయాల నిర్వహణలో ఎదుర్కొనవలసిన సమస్యలను వివరించారు.

గ్రంథాలయ కార్యకర్తలకు శ్రీయుతులు వి. వెంకటేశ్వర, ఎన్ శ్రీనివాసరావు సత్కారం చేసారు. (స్వ వి)

పోలండ్‌కు అమెరికా ధనం

పదికోట్ల డాలర్లు ఇవ్వవచ్చు

వాషింగ్టన్, ఏప్రిల్ 25 : పోలండుకు 10 కోట్ల డాలర్ల వరకూ కంటనే సహాయం చేయడానికి అమెరికా తలపెట్టుకున్నట్లు తెలియవస్తోంది.

ఇప్పటికు ఈ రెండుదేశాల మధ్య కుంతలాలు పొసుగుతున్నాయి. ప్రస్తుతానికి ఈ 10 కోట్ల డాలర్లకు సంబంధించి ఒప్పందంజరగవలసివుంటుందనీ, ఇంకా ఇదివరకు మొత్తాలకు సంబంధించి కుంతలాలు పొసుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ ఒప్పందం పూర్తిగా అనంతరం, అమెరికా, పోలండుతో, రెండో ప్రపంచయుద్ధం అనంతరం, పోలియట్ ప్రభుత్వం జారీయంచేసిన అమెరికా వారి ఆస్తులకు సంబంధించి సంప్రదింపులు ప్రారంభిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

కాశ్మీర్ విమోచన సమితి ఏర్పాటు

కరాచీ, ఏప్రిల్ 24 : కాశ్మీర్ అంశంపై భారత వ్యతిరేక ప్రచారం కొనసాగించే నిమిత్తం, మాజీ మేజర్ జనరల్ అక్బర్ ఖాన్ "కాశ్మీర్ విమోచన సమితి"ని ఏర్పాటు చేశారు.

పాకిస్తాన్, భారతదేశంపై దండయాత్ర జరిపే అవకాశం లేదనీ, అలా జరిపే పక్షంలో అది మరుక్షణమే అవుతుందనీ వీరన్నారు.

కాశ్మీర్ విమోచన కేంద్రాల మూసివేత

లాహోర్, ఏప్రిల్ 24 : మాజీ ఖాస్కర్ నాయకుడు శ్రీ అల్లా మహమ్మద్ అరెస్టు అయిన కారణంగా కాశ్మీర్ విమోచనకు గాను స్వచ్ఛందక సేవకులను ఎన్నుకునే 192 కేంద్రాలను మూసివేసినట్లు ప్రకటించారు.

సింహళ

భూదానోద్యమం విలువ

అమెరికా ఐరోపాలు గ్రహింపు భావే వివరణ

తిరువనంతపురం ఏప్రిల్ 23 ఆచార్యవినోబాభావే ఇవ్వాళ తిరువనంతపురం చేరారు కేరళలో పాదయాత్ర ప్రారంభమై ఇది ఆరవరోజు అయిన సర్వోదయ కార్యకర్తల భేటీలో మాట్లాడారు మళయాళం రచయితలను గ్రంథకర్తలను కలుసుకున్నారు

ధనంకంటే భూమికి శాశ్వతమైన విలువ వున్నందున తాను భూదానోద్యమానికి పూనుకున్నటు కార్యకర్తలకు ఆచార్య వినోబాభావే చెప్పారు

"గ్రామాలు స్వయం సమృద్ధమైన వాడు గ్రామప్రజలకు డబ్బు అవసరం వుండదు అప్పుడు డబ్బు విలువ దానంతట అదే తగ్గుతుంది అయినా ప్రజలకు ఇంకా డబ్బు అంటే వ్యామోహం వుంది కాబట్టి సంపత్తిదానం కూడా ప్రారంభించాను" అని వినోబాజీ అన్నారు.

ప్రార్థనా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంయావత్తూ ఈ భూదానాన్ని శ్రద్ధగా గమనిస్తోందని ఆచార్యుడు చెప్పారు

ఐరోపా ఆసియాలాని అనేకదేశాల ప్రజలు ఈ భూదానంగూర్చి తెలుసుకొనుటకు తమవద్దకు వచ్చారనీ, ఇంతవరకు ప్రపంచానికి కార్యక్రమం అధికారంద్వారానే సమస్యలను పరిష్కరించుకోవటం తెలుసనీ, ఇప్పుడిప్పుడే మరోమార్గం వున్నదని అమెరికా ఐరోపా ప్రజలు గుర్తిస్తున్నారనీ శ్రీ వినోబా తెలియజేశారు

రాఘవ స్మారక నాటక పోటీలు

ఫలితాలప్రకటనబహుమతీ ప్రదానం

విజయనగరం, ఏప్రిల్ 21 బళ్లారి రాఘవాచారి స్మారకార్థం 16 నుంచీ 20 వరకూ ఇక్కడ జరిగిన నాటక నాటిక పోటీలలో ఈక్రిందివాటికి బహుమానాలు లభించాయి

ఉత్తమ నాటకప్రదర్శన తెరలో తెర" రచన- శ్రీ కె గంగాధరరావు, (కళావతి, బాపట్ల)

ఉత్తమ నటుడు శ్రీ ఆర్ వి వలం (హితశ్రీ గారి "విచిత్ర జీవులు" లో సుందరం పాత్ర (ఆంధ్ర నాటక సాహిత్య సంఘం జమ్మడీ పూర్)

ఉత్తమనటి కుమారి రాధాకుమారి

ఉత్తమనాటికా ప్రదర్శన "వర ప్రసాదం" రచన ఆత్రేయ (కవిరాజు స్మారక క్లబ్ విజయనగరం)

ఉత్తమ నటుడు శ్రీ గరి మెళ్ళ రామమూర్తి (శ్రీ రాని కొండలరావు గారి) "కుక్కపిల్ల దొరికింది"లో చిదంబరం యువజన నాటక సంఘం (శ్రీ కాకుళం)

ఉత్తమనటి: శ్రీమతి రాగేశ్వరి ("వరప్రసాదం" లో తల్లి)

ఉత్తమ నాటకరచన "తెరలో తెర" శ్రీ కొర్రపాటి గంగాధరరావు

ఉత్తమ నాటికరచన: "కుక్కపిల్ల దొరికింది" శ్రీ రాని కొండలరావు

రెండవబహుమతి నాటకం "విచిత్రజీవులు" (ఆంధ్ర నాటక సాహిత్య సంఘం)

మూడవ బహుమతి నాటకం "పీడపురుగులు" (ప్రజానాట్యమండలి విజయనగరం

నాటిక, రెండవబహుమతి "కుక్కపిల్ల దొరికింది"

నాటిక, మూడవబహుమతి "తీర్పు" (విశాఖ నాటక కళామండలి)

ఉత్తమ రంగాలంకరణ "తీర్పు"

ఉత్తమ హాస్యనటుడు పి నరసింగరావు ("వారఫలాలు" లో ఆచారి)

ఆంధ్ర సేవా కళామందిరంవారు హిందీ నాటకం ప్రదర్శించినందుకు ప్రత్యేక బహుమతి అందుకున్నారు మరి కొంతమందికి ప్రత్యేక బహుమతులు వచ్చాయి బహుమతులను పూర్తా అధిపతి శ్రీ జి కె మంగరాజు అందజేశారు. (స్వ వి)

శ్రీ నాయకర్‌కు రు 100లు జరిమానా

కోర్టు ధిక్కార నేరం

మద్రాసు, ఏప్రిల్ 23 మద్రాసు హైకోర్టు ప్రధాన న్యా॥ పి వి రాజమన్నార్ న్యా॥ ఎ యస్ పంచాపకేశయ్యర్ కలిసి యీ వాళ ద్రావిడ కజగం నాయకుడు ఇ వి రామస్వామి నాయకరు ఆయన భార్య శ్రీమతి ఇ వి ఆర్ మణిఅమ్మాళ్‌పై కోర్టు ధిక్కార నేరం అభియోగాన్ని విచారణచేసి ఉభయులు నేరం చేసినట్లు తీర్పు యిస్తూ శ్రీ నాయకరుకు రు 100 జరిమానా విధించారు శ్రీమతి మణిఅమ్మాళ్ సమందలింపుకోవదలిపోవారు

న్యాయమూర్తులు తమ తీర్పులో యీ క్రింది విధంగా తెలిపారు

కోర్టు తీర్పులు చట్టబద్ధంగా లేవని గానిలోపాలు ఉన్నాయని గాని విమర్శించటానికి ప్రతి పౌరునికి హక్కు ఉన్నది అట్టి తీర్పులను న్యాయమూర్తులతిర్వింతో గాని పక్షపాతబుద్ధితోగాని చెడాగడవటం తప్పకుండా కోరు ధిక్కారణ అవుతుంది దేశంలో న్యాయస్థానాల ప్రతి గౌరవ నిలబెట్టేందుకు న్యాయమూర్తుల నిజాయితీని శంకించేటటు వంటి చర్యలను నివారించటం జరగదు

సూయజ్ రవాణాలో వివాదాల పరిష్కారం

ప్రపంచ న్యాయస్థానం పరిశీలనకు కైరో ఒప్పుదల

కైరో, ఏప్రిల్ 24 సూయజ్ కాల్వమీద అంతర్జాతీయమైన పెత్తనాన్ని తిరస్కరిస్తూ, తాను ఏపద్ధతిలో ఆ కాల్వను వదవదలచుకొన్నదీ ఈజిప్టు నేడు ప్రకటించింది.

అయితే ఇవ్వాళ చేసిన ఈ ప్రకటనలో, పూర్వం అన్ని దేశాలకు అందజేసిన నివేదికలోకన్నా, ఒక్క కొత్త విషయం వుంది అది ఏమిటంటే, 1888 ఏర్పాట్లలో, ఈజిప్టుమీద వున్నట్లు చెప్పబడిన బాధ్యతలగూర్చి తిగాదా ఏమన్నా వస్తే, ఆ తగాదాను, ఈజిప్టు ఎరిక్కర్తృత్వానికి, అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు వదులుతుంది ఆ తీర్పును తిగాదాలో రెండు వర్గాలు ఆమోదించాలి అన్ని వర్గాలూ ఆమోదిందడం విధి అని ఈజిప్టు భావిస్తోంది

ఈజిప్టు చేసిన నేటి ఈ ప్రకటనలో పాతవి, కొత్తవి అన్నీ కలిపి మొత్తం 10 అంశాలు వున్నాయి ఇది ఒక విధంగా మార్చి 18 నాటి ప్రకటనకు వివరణ వంటిది దీన్ని ఈజిప్టు నేడు సమితి కార్యదర్శికి అందజేసింది దీనితో పాటు ఈజిప్టు విదేశాంగమంత్రి డా॥ బాజీ, ఆ కార్యదర్శికి ఒక లేఖను గూడా అందచేశారు ఈ ఉత్తరంలో సూయజ్ కాల్వను అధికారికంగా నాశలకు తెరుస్తున్నట్లు తెలియజేశారు అంతేగాక, ఈ పత్రం అంతర్జాతీయ వ్యవహారపత్రం అని, దాన్ని అట్లా సమితిలో సమోదుచేయ వలసిందని గూడా కోరారు.

సూయజ్ కాల్వను, ఈజిప్టు నెలకొల్పిన సూయజ్ కాల్వ అధికారిక వర్గం నడుపుతుందని అది స్వతంత్రమైన వ్యవస్థ అని తెలియ జేశారు

ఈ అన్ని విషయాలను నేడు కైరో రేడియో ప్రసారం చేసింది

సూయజ్ కాల్వను గురించి, దాని పరిపాలన వ్యవహారాన్ని గురించి ఈజిప్టు, సమితికి అందజేసిన ప్రకటనలో ముఖ్యాంశాలు ఇవి (1) 1888 కాన్‌స్టాంట్‌నోపుల్ ఏర్పాట్లను ఈజిప్టు తూ చ తప్పకుండా పాలిస్తుంది ఆ ఏర్పాట్లను ఈ జిప్టు పూర్తిగా అంగీకరించింది అది విధిస్తున్న అన్ని బాధ్యతలు పాలింపబడతవి

(2) సమితి ధర్మసూత్రాలను, ప్రణాళికను ఈజిప్టు ఆమోదించింది ఆ ప్రకారమే ఈ కాల్వను నడిపిస్తుంది ఇతర దేశాలు గూడా ఆ దేవిధంగా సమితి ధర్మాలను పాటిస్తూ, 1888 ఏర్పాట్లను గౌరవిస్తూ నడుచుకుంటారనే ఆశిస్తున్నది

(3) ఇక ఆ 1888 ఏర్పాట్ల ప్రకారమే, అన్ని దేశాల నౌకలు ఈ కాల్వలో హాయిగా ప్రయాణం చెయ్యగల పీర్లు అన్నీ ఈజిప్టు కల్పిస్తుంది ఈ నౌకలు ఆ కాల్వను వాడుకుంటున్నందుకు సుంకాన్ని చెల్లించాలి 1889లో పాత సూయజ్ కాల్వ కంపెనికి, ఈజిప్టుకు ఈ విషయంలో ఒక ఒప్పందం కుదిరింది ఆ ఒప్పందం ప్రకారమే ఇప్పుడు గూడా, అంతా, సుంకాలను చెల్లించాలి ఈ సుంకాలను పెంచవలసిన అవసరం కల్గితే, 12 నెలలకు 1% కంటే అధికంగా పెంచారు ఆ విధ పెంచవలసి వస్తే కాల్వ వాడకందార్లతో మాట్లాడి వారి ఇష్టం గూడా ఏమిటో తెలుసుకొని, మరీ పెంచుతారు. ఈ సుంకాలు చేసినా, వ్యవహారం తేలకపోతే, అప్పుడుదాన్ని, పరిష్కర్తృత్వానికి వదులుతారు

(4) సూయజ్ కాల్వమీద పెత్తనం అంతా సూయజ్‌కాల్వ అధికార వర్గానిదే దీన్ని ఈజిప్టు ప్రభుత్వం 1956 జూలై 26 న స్థాపించింది ప్రపంచంలో ఈ కాల్వను వాడుకుంటున్న అన్ని రాజ్యాలు గూడా, ఈ అధికారవర్గంతో సహకరించి పని చేసుకోవాలి అందువల్ల ప్రపంచంలో నౌకాసంస్థలకు, వాణిజ్య సంస్థలకు, ఈ అధికార వర్గానికి మధ్య సహకార భావం పెంపొందేందుకు, ఈజిప్టు ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నిస్తుంది

ప్రపంచబ్యాంకుతో ఏర్పాటుకు ప్రయత్నం

(5) ఈ కాల్వలు వాడుకునే నౌకలు చెల్లించే సుంకాన్ని, అంతా "అల్ బ్యాంక్ అవ్ అహీ అల్ మిస్రి (నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఈజిప్టు) వారి కట్టాలి ఇప్పుడు కాల్వ అధికారవర్గం అంతర్జాతీయ పరిష్కార శాల బ్యాంకుతో, ఈ సుంకాల విషయంలో కొన్ని ఏర్పాట్లు చేసుకోడానికి ప్రయత్నిస్తున్నది అది సఫలం అయితే, ఆ బ్యాంకుకు గూడా ఈ సుంకాలను కటవచ్చు

కాల్వను బాగుచేయించడం మొదలైన బాధ్యతల నన్నింటిని గూడా ఈ అధికార వర్గమే వహిస్తుంది ఇందుకుగాను సుంకాలవల్ల వచ్చిన ఆదాయంలో 25% ఆదాయాన్ని ఒకనిధిగా ఏర్పాటు చేస్తారు ఇంకో 5% ఆదాయాన్ని ఈజిప్టు ప్రభుత్వానికి కప్పం కడతారు

(6) సూయజ్ కాల్వ కార్యనిర్వహణం ప్రకారం దీని పరిపాలన సాగుతుంది ప్రస్తుతం జారీచేసిన ఈ ప్రకటన మార్పులు అవ్వ జరిగితే వాటిని గూర్చి అందరికీ తెలియజేస్తుంది ఫిర్యాదులు ఏమన్నా చేయదలచుకుంటే, వాటిని, ఈ అధికార వర్గానికి పంపుకోవాలి

తగాదాలకు పరిష్కారం

(7) 1888 కాన్‌స్టాంట్‌నోపుల్ ఏర్పాట్ల ప్రకారం కొన్ని బాధ్యతలను ఈ అధికారవర్గం పాలించవలసి వుంది వాటిని తు చ తప్పకుండా పాలిస్తుంది ఇందులో ఒకరు ఎక్కువ అని, ఒకరు తక్కువ అని ఏమీ వుండదు అన్ని దేశాల నౌకలను సమానంగా చూస్తుంది అట్లా చూడ్డంలేదని ఎవరికైనా తోస్తే ఆ తోచిన వారు కాల్వ అధికార వర్గానికి ఫిర్యాదును పంపుకోవాలి ఆ అధికారవర్గం దాన్ని విచారించి పరిష్కరిస్తుంది అట్లా మంతనాలవల్ల, ఈ తగాదా తీరని పక్షంలో అప్పుడు దాన్ని పరిష్కర్తృత్వానికి పంపవచ్చు ఈ పరిష్కర్తృ సంఘంలో కాల్వ అధికారవర్గం ప్రతినిధి ఫిర్యాదు చేసిన వారి ప్రతినిధి, కాల్వ అధికారవర్గం, ఆ ఫిర్యాదు తెచ్చిన వాళ్ళు, కలిసి ఎనుముగురే ఇంకా ప్రతినిధి సభ్యులుగా వుంటారు ఇందులో మూడో సభ్యుని ఎన్నిక విషయమై ఏకీభావం కుదరని పక్షంలో అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుడు, ఆ సభ్యుణ్ణి సూచిస్తారు ఆ సూచించిన మనిషిని ఈ తగాదాలోని ఇరువర్గాలూ ఆమోదించాలి ఇక పరిష్కర్తృత్వంలో నిర్ణయం ఆ పరిష్కర్తృత్వం సంఘంలోని అధిక సంఖ్యాకుల అభిప్రాయాన్ని బట్టి వుంటుంది ఆ నిర్ణయాన్ని రెండు పక్షాలూ ఆమోదించి తీరాలి

పాతకంపెనికి పరిహారం

(8) ఇక సూయజ్ కాల్వను జాతీయం చేసినందుకు ఇవ్వవలసి వున్న పరిహారం విషయంలో ఏకీభావంకుదరని పక్షంలో, దీన్నిగూడా పరిష్కర్తృత్వం ద్వారా తేల్చుకొనడానికి ఈజిప్టు అంగీకరిస్తోంది అంతర్జాతీయ న్యాయశాస్త్రాల ప్రకారం ఈ పరిష్కారం జరగాలి

(9) 1888 ఏర్పాట్లను గురించిగాని, ఇప్పుడు ఈ ప్రకటనలో వున్న విషయాలను గురించిగాని, తగాదాలుతప్పే, వాటిని సమితి ధర్మసూత్రాల ప్రకారం తేల్చుకోడానికి ఈజిప్టు సిద్ధంగావుంది ఇట్లుగాని, ఇంకా ఇతరమార్గాల ద్వారాగాని, ఈ తగాదాలు పరిష్కారం కాని పక్షంలో, అంతర్జాతీయ న్యాయస్థానానికిపోయి, వారు ఇచ్చిన తీర్పుకు, అంతబద్ధులై నడుచుకోవాలి ఆతీర్పులను ఈజిప్టులో అన్యాయస్థానం శాసనంలోని 36 వ అధికరణాన్ని అనుసరించి ఆమోదిస్తుంది

(10) ప్రపంచంలో అన్ని రాజ్యాలు ఈ సూయజ్ కాల్వను ఉపయోగించుకోడానికి వీలుగాను, ప్రపంచంలో శాంతిని, సౌభాగ్యాన్ని, ఆశాంతుంచి ఈజిప్టు ప్రభుత్వం ఈ ప్రకటనచేస్తోంది ఈవిధంగా ఇది అంతర్జాతీయమైన వ్యవహార పత్రం అవుతోంది అట్లాభావించి, దీనిమీద సంతకాలుచేసి, దీన్ని సమితిలో వుంచాలి

బాగ్దాద్ దేశాల్లో కొత్త వలసవాదం

అమెరికన్లపట్ల పాక్ పార్లమెంటులో విమర్శలు

కరాచీ ఏప్రిల్ 24 అమెరికన్లపట్ల పాకిస్తాన్‌లోనూ ఇతర బాగ్దాద్ కూట రాజ్యాలలోనూ ప్రభుత్వాలు చూపుతున్న ప్రత్యేక భయభక్తులను గురించి, పాకిస్తాన్ పార్లమెంటులో ఇవ్వాళ తీవ్ర విమర్శలు చెలరేగాయి

సుమారు రెండు మాసాల క్రింద కరాచీలో ఒక పాకిస్తానీ జాతీయుడు ఒక అమెరికన్ ఇంజనీరు కారుక్రిందట పడి మరణించాడు కాని ఆ ఇంజనీరు ఆగకుండా కారులో జారిపోయాడు అక్కడే ఉన్న ఒక పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగి కారులో తరిమివెళ్ళి అమెరికన్ ఇంజనీరును పట్టుకుని పోలీసులకు అప్పగించాడు

ఇంజనీరుపై న్యాయస్థానంలో విచారణ జరిగినప్పుడు, అమెరికన్ రాయబారి ఉద్యోగులకు స్థానిక శిక్షా న్యాయశాసనాలు వర్తించవనే నియమం తమకుకూడా వర్తిస్తుందని అతడు వాదించాడు వాస్తవానికి అతడు ఒక వ్యాపారసంస్థలో ఉద్యోగి అతడికి అది వర్తించదు అయినా ఇంజనీరు వాదాన్ని స్వీకరించి, న్యాయస్థానం అతణ్ణి విడిచిపెట్టింది అతడు చనిపోయిన పాకిస్తానీ భార్యకు రు 5 వేలు స్వయంగా పరిహారం ఇచ్చాడట

అతడు అమెరికన్ అయినందువల్ల పాకిస్తాన్ అధికారులు ఏదో గూడుపుఠాణీచేసి, ప్రమాదం వార్తనే నెల్లాళ్ళవరకూ పత్రికలకుకూడా అందకుండా చేశారనీ, న్యాయస్థానంలో విచారణ సమయంలో ఇంజనీరును పట్టియిచ్చిన పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగి సాక్ష్యమైనా ఇవ్వకపోవడానికి ప్రభుత్వ జోక్యమే కారణమైవుండాలనీ, ఇంజనీరు తప్పవాదాన్ని న్యాయస్థానం అంగీకరించడంలో కూడా ఎక్కడో ఏదో దోషం జరిగిరికదనీ అరోపిస్తూ ఇవాళ పాకిస్తాన్ పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులు ఆరోపణలు చేశారు

ఈ అంశంపై ప్రతిపక్షాల కోరిక పురస్కరించుకుని పార్లమెంటులో మూడు గంటలసేపు ప్రత్యేక చర్చ జరిగింది

చర్చను ప్రతిపాదించినశ్రీ యూసఫ్ హారూన్, పాకిస్తాన్, అధికారులు తమ దేశంలో అమెరికన్లపట్ల ప్రత్యేకశ్రద్ధ భక్తులు, ప్రత్యేక న్యాయవిధి చూపుతున్నట్లున్నదని విమర్శించారు

బాగ్దాద్, మనిలా కూటరాజ్యాలలో తప్ప, ప్రపంచంలో ఏ యితర రాజ్యంలో పాశ్చాత్యులు పాకిస్తాన్‌లో మాదిరిగా ఇంత విశేష హోదా అనుభవిస్తున్నది లేదు అని శ్రీ ఇస్తీక్ రుద్దీన్ అన్నారు,

ఇరాన్‌లో ముగ్గురు అమెరికన్లను ఎవరో బందిపోటు దొంగలు హత్య చేసినందుకు ప్రధానమంత్రి రాజీనామా ఇచ్చారు ప్రభుత్వం సైన్యాన్ని నియోగిలచి హంతకులను వెతికించింది

పాకిస్తాన్‌లో ఈ పాకిస్తానీ మోటారుక్రిందపడి చనిపోయినట్లు, అమెరికన్ దేశస్థుడి ప్రమాదానికి గురైతుంటే పాకిస్తాన్ విదేశాంగమంత్రి వారిపద నికే ముప్పుతెచ్చి ఉండేదని శ్రీ ఇస్తీక్ రుద్దీన్ అన్నారు

ఇవన్నీ చూస్తూవుంటే ఆసియా అమెరికాలమధ్య కొత్తవలస ప్రభావం ఏర్పడుతున్నట్లున్నదని శ్రీ దౌలతానా అన్నారు

విమర్శలకు జవాబిస్తూ స్థానిక శాసనాలనుండి రక్షణ పాకిస్తానీలకు అమెరికాలోనూ లభిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ అంజదాలీ అన్నారు ఒక సంఘటనలో పాకిస్తాన్ రాయబారి కుమారుని విషయంలో అమెరికా ప్రభుత్వం అటువంటి రక్షణ ఇచ్చిందన్నారు

అమెరికన్లను ఈవిధంగా విమర్శించినందుకు వారు ఆక్షేపణ తెలిపారు

ఎక్కడో ఏదో లోపం సంభవించి వుంటుందని ఒప్పుకుంటూ న్యాయశాఖామంత్రి శ్రీ అమీర్ ఆజం, ఆ అమెరికన్ ఇంజనీరుపై తిరిగి అభియోగం తీసుకురాగలరనీ వాగ్దానం ఇచ్చారు

కాశ్మీర్ సమస్యపై మండలిలో చర్చ

జారింగ్ నివేదిక అందిన నెలతర్వాతనే

న్యూయార్కు, ఏప్రిల్ 23 ఈ వారంలో శ్రీ జారింగ్ తన కాశ్మీర్ నివేదికను భద్రతామండలికి సమర్పిస్తాడనుకున్నారుగాని, అది ఇంకోవారం ఆలస్యమయ్యేట్లు కన్పిస్తోంది వచ్చే వారం మొదటిరోజుల్లో ఆయన దీన్ని సమర్పించవచ్చునని, మొత్తం 5000 మాటలతోకూడిన పత్రంగా ఇది వుంటుందని అభిజ్ఞులు చెబుతున్నారు

ఇక దీన్నిగూర్చిన చర్చగూడా ఆ వెంటనే ప్రారంభంకాదు అని వీరు చెబుతున్నారు దీన్ని ఆయన సమర్పించిన అనంతరం, ఒక నెలరోజులు తర్వాతగాని, భద్రతా సంఘంలో చర్చజరగదని అంటున్నారు

ఇందుకు వీరు చెబుతున్న కారణం ఇది భద్రతామండలి సభ్యులు, ఈ చర్చకుముందు, ఈ పత్రాన్ని సమగ్రంగా పరిశీలించి, మరీ చర్చకు దిగాలని భావిస్తున్నారు అందువల్ల ఈ నెలరోజులు ఆలస్యం జరక్కతప్పదు.

కమ్యూనిస్టులవల్లనే జోర్డాన్‌కు చిక్కులు

అవసరమైతే సైనిక పరిపాలన; హుస్సేన్ రాజు ప్రకటన

ఖలీదీ మంత్రివర్గం రాజీనామా వార్తలు; అమెరికన్లకు ప్రతికూలంగా ఆందోళన

అమ్మాన్, ఏప్రిల్ 24 జోర్డాన్‌కు ఇప్పుడు సంభవించిన చిక్కులన్నీ అంతర్జాతీయ కమ్యూనిజంవల్ల నేఅని, రాజుహుస్సేన్, నలుగురు అమెరికన్ విలేఖరులతో గోష్ఠిలో ఆరోపించారు

అవసరమైతే తమ దేశాన్ని రక్షించుకోడానికి సైనిక శాసనం అమలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు ప్రకటించారు

జోర్డాన్ లోని రాజకీయపక్షాలు కొన్ని ఇతర దేశాలతో పక్షాలతో కుమ్మక్కై, జోర్డాన్ సైన్యములో ప్రవేశించాలని ప్రయత్నించాయి కాని సైనికాధికారులు ఆ ప్రయత్నాలను నిరోధించారు అని రాజు చెప్పారు ఈనాడు తమకు తమ మిత్రులకూ ప్రజలలోనూ సైన్యంలో పలుకుబడి బాగా బలపడిందన్నారు సైన్యం యావత్తు తమ అంటనే ఉందన్నారు

ఖలీదీ మంత్రివర్గం ఇవాళ రాజీనామా ఇచ్చిందనీ, శేఫే జోర్డాన్ అంతటా సైనిక శాసనం అమలు జరుగుతుందనీ అమ్మాన్‌లో అధికారులతో అనుబంధనల కొన్ని వర్గాలవారు చెప్పారు

త్వరలోనే ఒక అధికార ప్రకటన వెలువడగలదని, అమ్మాన్ రేడియో తెలిపింది

సిరియా జోర్డాన్ పోకలు బంద్

డెమాస్కస్, ఏప్రిల్ 24 సిరియాతో రాకపోకలను స్తంభింపచేస్తూ, జోర్డాన్ సరిహద్దులను మూసివేసేందని తెలుస్తున్నది

ఈవార్తకు సిరియా అధికారులు నిశ్చయులైనట్లు డెమాస్కస్ రేడియో తెలిపింది

ఇవాళ సిరియా మంత్రివర్గం, అధ్యక్షుడు శ్రీ షుక్రీ ఎల్‌కువాట్లీ అధ్యక్షతన క్రింద సమావేశమై, జోర్డాన్ పరిస్థితులను చర్చించింది జోర్డాన్‌లో వివిధ పక్షాలమధ్య సఖ్యతి చేకూర్చడానికి సిరియా ప్రయత్నించాలనుకుంటున్నదని ఒకరు చెప్తున్నారు

రాజధానిలో సమ్మె, ఊరేగింపులు

అమెరికన్లకు విరుద్ధంగా నినాదాలు

అమ్మాన్, ఏప్రిల్ 24: బసెన్ హోవర్ పథకాన్ని తీవ్రంగాదూషిస్తూ ఇవ్వాళ అమ్మాన్ నగర వీధులలో యువకులు ఊరేగింపులు జరిపారు వామపక్షాల ఆదేశం పురస్కరించుకొని నగరంలో దుకాణాలను అనేకం మూసివేశారు అనేకమంది సమ్మెచేశారు

పాశ్చాత్యుల రాయబార కార్యాలయాలవద్ద రక్షకదళాలు కాపున్నాయి

అమెరికన్లను ఈ దేశం రాబడనీ, పక్షే సహాయాన్ని నిరోధించగలరనీ హెచ్చరిస్తూ యువకులు నినాదాలు చేశారు కొన్నిచోట్ల గుంపుకు రక్షకదళాలు చెదరగొట్టాయి

ఈ సమ్మె ప్రదర్శనలు చివరకు రాజు హుస్సేన్‌కూ, ప్రతిపక్షాలకూ మధ్య బలాబలాలు తేల్చుకునే పరీక్షగా పరిణమించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు

సర్వపక్షాల మంత్రివర్గం నిర్మించాలని ప్రతిపక్షాలు చేసిన సూచనను రాజు తిరస్కరిస్తే, ఖలీదీ మంత్రివర్గం రాజీనామా చేస్తుందని వీరంటున్నారు

పూర్వప్రధాని, ప్రస్తుత విదేశాంగ మంత్రి అయిన శ్రీ సబుల్సీ తమమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారని, జాతీయ సామ్యవాదపక్ష నాయకుడు ఒకచోట ఊరేగింపుదార్లకు చెప్పారు

సరిహద్దుల్లో ఇజ్రేల్ ఇరాక్ సైనికులు?

టెల్‌అవీవ్, ఏప్రిల్ 24 ఇజ్రేలీ, ఇరాక్ సైనికదళాలు జోర్డాన్ సరిహద్దులలో కేంద్రీకృతమైనట్లు రిపబ్లికన్ పార్టీ పక్ష పత్రిక "హారెట్జ్"లో ఒక వ్యాసకర్త తెలుపుతున్నాడు

బాగ్దాద్ కూటానికి చెందిన దురాక్రమణ పక్షులయిన రాజ్యాలూ, ఇజ్రేల్ కలిసి జోర్డాన్ వ్యవహారాల్లో ప్రత్యక్ష ప్రమేయం కల్పించుకోడానికి కుట్ర పన్నాయని ఈపత్రిక ఆరోపించింది

అయితే అరబ్ ప్రజలు ఒంటరిగా లేరనీ, వారికి శాంతిని వాంఛించే ప్రజలందరూ అండగా ఉన్నారనీ వ్రాసింది.

విదేశీ పెట్టుబడికి ప్రోత్సాహం

ప్రభుత్వానికి వాణిజ్య మండలి అధ్యక్షుని సలహా

కలకత్తా, ఏప్రిల్ 24 భారత దేశంలో పారిశ్రామికాభివృద్ధికి మిత్ర దేశాలలోని వ్యాపారస్తులు పెట్టుబడులు పెట్టడానికి సుముఖంగానే ఉన్నా పరిశ్రమలను జాతీయం చేస్తారనే అనుమానంవల్ల ముందుకురావడం లేదనీ, అందువల్ల ఈ విషయంలో భారత ప్రభుత్వం స్పష్టమైన హామీల నీయాలనీ భారత వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో ఈమండలి అధ్యక్షుడు శ్రీ కె పి గోయెంకా అన్నారు

దేశాభివృద్ధికి విదేశీ పెట్టుబడులు ఎంతో అవసరమనీ, కొన్ని దేశాలు కేవలం విదేశీ పెట్టుబడుల వల్లనే అభివృద్ధి చెందాయనీ అన్నారు ఎన మతుల అభివృద్ధి పరిశీలనకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించి సందుకు ఈయవ హర్షించారు

రాయలసీమ గ్రామోద్యోగుల సమావేశం

ఏరూరు, ఏప్రిల్ 28: జమూబండిలో పాల్గొనడానికి నిరాకరిస్తూ కొన్ని శాఖా సంఘాలు జరిపిన నిర్ణయాల ఫలితంగా ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించేనిమిత్తం, రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం యీ నెల 28 వ తేదీని అదవానిలో సమావేశం అవుతుందని కార్యదర్శి ప్రకటిస్తున్నారు శ్రీ ఎమ్ సంజీవ రెడ్డి ఆధ్యక్షతన వహిస్తారు

గ్రామోద్యోగుల వేతనాలు పెంచడం గురించి, గ్రామోద్యోగుల ప్రతిపత్తి వివరిస్తూ రాష్ట్రప్రభుత్వం పంపిన లేఖ గురించి కూడా సమావేశంలో చర్చలు జరుగుతవి

శ్రీ కూర్మాంలో ఆరోగ్య కేంద్రం

శ్రీకాకుళం ఏప్రిల్ 22 సమాజ అభివృద్ధిశాఖ ఆధ్వర్యాన శ్రీ కూర్మాం గ్రామంలో నెలకొల్పిన ఆరోగ్య కేంద్రానికి జిల్లా కలెక్టరు శ్రీవి సుందరేశన్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు

సభకు శాసనసభ్యుడు శ్రీ పి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు శ్రీ కె అప్పలనాయుడు స్వాగతం చెప్పారు జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం ఆరోగ్య కేంద్రం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు

(స్వ వి)

మంగళగిరిలో బాలానంద సంఘం

మంగళగిరి ఏప్రిల్ 21 సమాజ వికాస కేంద్రం యూజమాన్యాన మూర్తి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలానంద సంఘానికి శ్రీ కొడుమంచి వెంకట సుబ్బయ్య చౌదరి ప్రారంభోత్సవం జరిపారు

సభకు డా॥ కె వెంకటరత్నం అధ్యక్షత వహించారు ప్రాథమిక అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ లక్ష్మయ్య, సాంఘిక విద్యా నిర్వహణోద్యోగి శ్రీ ఎస్ వి కె శాస్త్రి బాలానంద సంఘం వల్లకలిగే ప్రయోజనాలను వివరించారు శ్రీ వి రామమూర్తి వందన సమర్పణం చేశారు

సంఘంలో ప్రస్తుతం 80 మంది బాలబాలికలున్నారు (స్వ వి)

ఊడుపుడాడిలో మహిళా మండలి

ఊడుపూడి ఏప్రిల్ 21 గ్రామంలో నూతనంగా నెలకొల్పిన "మహిళా మండలికి సమాజ వికాసశాఖ ఉద్యోగిని కుమారి కె వసంతాదేవి 15 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు

సంస్థ కార్యవర్గానికి దిగువవారు ఎన్నికయ్యారు శ్రీమతులు కె వెంకటరమణమ్మ (అధ్యక్షురాలు), కె సుభద్రమ్మ (ఉపాధ్యక్షురాలు) పి సుబ్బాయమ్మ (కార్యదర్శిని) టి శంకరమ్మ (కోశాధికారిణి), కె సీతారత్నం (సలహాదారు) (స్వ వి)

సూయజ్ సమస్యపై భద్రతామండలి చర్చ

అమెరికా అభ్యర్థనపై శుక్రవారం సమావేశం

న్యూయార్కు, ఏప్రిల్ 24 అమెరికా అభ్యర్థన పురస్కరించుకొని, సూయజ్ కాల్వ సమస్యను గూర్చి చర్చించడానికి, భద్రతామండలి శుక్రవారంనాడు రాత్రి 9 గంటలకు సమావేశం అవుతున్నది

ఈ కాల్వలో రవాణా నిర్వహణను గూర్చి, ఈజిప్టు ప్రకటన వెలువడిన అనంతరం కొద్దిగంటలలోనే అమెరికా ఈ అభ్యర్థనను మండలికి అందజేసింది రేపటి ఈ సమావేశంలో ఈజిప్టుతో పడిపిన సమాలోచనల వివరాలను అమెరికా తెలియజేస్తుందిఅనుకుంటున్నారు

ఇది అదనుగా తీసుకుని, పశ్చిమ రాజ్యాలు అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను దెబ్బకొట్టి తెచ్చి వారిచేత ఈజిప్టు మీద దురాక్రమణ జరక్కముందు భద్రతామండలి ఆమోదించిన అరు సూత్రాలను ఆమోదింప జేయాలని చూస్తున్నారట కాని వీరి ఆటలు సాగుతాయనడానికి అవకాశం ఏమీ కన్పించడం లేదు

ఈసూత్రాలలో వివాదగ్రస్తమైనది ఈ కాల్వకు రాజకీయాలతో సంబంధం లేకుండా చెయ్యడం అన్నది ఇవ్వాళ ఈజిప్టు యీ కాల్వను గురించి చేసిన ప్రకటనలో ఈ అంశంలేదు అందువేతనే అప్పుడే ఫ్రాన్సులో ఈజిప్టు ప్రకటనను గురించి కొంత విరుద్ధ విమర్శ బయలుదేరింది కొన్ని కొన్నిఅంశాలలో ఈజిప్టు మర్యాదగానే వ్యవహరించిందని అంగీకరిస్తూ, ఫ్రెంచివారు ఇది ఈ భద్రతామండలి సూత్రాలకు, 1888 ఏర్పాట్లలో కొన్ని ఏర్పాట్లకు గూడా మరోవిధంగావున్నదంటున్నారు వీరికి కాల్వ సుంకాలు పద్ధతిగూడా నచ్చినట్లు కనిపించడము లేదు భద్రతామండలి చర్చలలో యీ లోపాలన్నీ పద్దుబాటు కాగలవని వీరు ఆశిస్తున్నారు

మండలిలో జరిగేది ఏదీ ఉండదు

అయితే యీ అన్ని విషయాలను గూర్చి అమెరికాకైఖరి ఏమిటి

కొత్తగా 22 పారిశ్రామిక నగరాలు

సమాజవికాస కేంద్ర ప్రాంతాలలో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 సమాజ వికాస ఖండాల కేంద్ర స్థానాలలో ఇరవై రెండు చిన్న పారిశ్రామిక నగరాలను ఏర్పాటుచేయ నున్నట్లు ప్రభుత్వ ప్రకటనద్వారా తెలుస్తోంది

వీటిని ఎక్కడ ఏర్పాటుచేయాలన్నదీ కేంద్ర పరిశ్రమలశాఖనూ, చిన్నతరహా పరిశ్రమల సంయుక్త అభివృద్ధి కమిషనర్‌తోనూ సంప్రదించి నిర్ణయించవలసిందిగా కేంద్రం రాష్ట్రప్రభుత్వాలను కోరింది

హైద్రాబాదుసిలుపు ననుసరించి రాక!

కవిరాజ్ సంగీత దుర్గాదత్త శర్మ వైద్య బాదవతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప కవి పెట్టి నవారు హైద్రాబాదు విచ్చేసెదరు

• హైద్రాబాదు •

ప్రతినెల 27 తేది తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠి రోడ్ ఫోన్ 5591

సంప్రదింపు వేళలు : ఉ॥ 9 నుండి మ॥ 12 30 వరకు సా॥ 4 నుండి రాత్రి 7-30 వరకు పై తేదీని గుర్తించుకొని వారి విలువైన వైద్య సలహా పొందుడు వేళలు తప్పకుండుటకు విమానంలో వెళ్లెదరు

"నవరత్న కల్ప వాడండి"

వజ్రాలు మాణిక్యాలు ముత్యాలు పగడాలు వజ్రాలు గోమేధికములు నీలమణులువగైరా కొమ్ముది విలువగల రాళ్లు కలిసినది

దీర్ఘవ్యాధులు నూత్నవ్యాధులు పోగొట్టి పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది

నరముల బలహీనత అజీర్ణవ్యాధులు బోదకాలు భగందరము బొల్లి నాడీ వ్రణము మూలవ్యాధి ఉబ్బసం రక్త దోషం దీర్ఘవ్యాధులు నూన్నవ్యాధులు పోగొట్టి పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది

ఉచిత లిటరేచరుకు వ్రాయండి

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams Navratna

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ ఏజంట్లు కావలెను

ఊరు	
సైదాపూర్	మధ్యప్రదేశ్
కాళింగ్	ఒరిస్సా
న్యూహుబ్లీ	ధార్వార్
భువనగిరి	హైద్రాబాద్
మహబూబాబాద్	"

మేనేజర్,
ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

జయ పైప మాసములో 1 4 57 తేదీ నుండి ఆదివారపు సంచికతో సహా చందా వివరములు

	రూ	(జయ) పైసలు
సంవత్సర చందా	28	00
అర్ధ సంవత్సర చందా	14	00
3 మాసముల చందా	7	00
నెల చందా	2	50
విడిప్రతి సాధారణ దినములలో		7
ఆదివారపు దినపత్రిక		12
సచిత్ర వారపత్రిక		
సంవత్సర చందా	16	00
అర్ధ సంవత్సరచందా	8	50
విడి ప్రతి		25
భారతి (మాస పత్రిక)		
సంవత్సర చందా	12	00
అర్ధ సంవత్సర చందా	6	00
విడి ప్రతి	1	00

మేనేజర్, ఆంధ్రపత్రిక

Published and Published for Nageswara Rao Estate (private) Ltd by S Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhuprasad.



సెకండ్లలో సహా పరిపూర్ణమైన సమయం మాపే గడియారాన్ని ఢిల్లీ టెలిఫోన్ హౌస్‌లో శాశ్వతంగా అమర్చుతున్నారు ఇది ఫ్రాన్స్‌లో తయారైంది భారతదేశంలో ఇది మొదటిది ఒక పౌండ్ రికార్డరు ఫిల్మ్‌ద్వారా (ఫొటో 1) నిర్ణీత ప్రకటనలు 15 సెకండ్ల కొకసారి తెలుస్తాయి ఈ ప్రకటనలు మైక్రోఫోన్‌ద్వారా వినవచ్చు (ఫొటో 2) పంజాబాదకు "94" నెంబరు ఫోన్ కావ్యగా నే కైము ఎంతియింది వినిపిస్తుంది (ఫొటో 3)

రాష్ట్రాలలో అంగబలాల ఉమ్మడి వినియోగం

ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకొనే విషయం పరిశీలించాలని కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 ప్రతిరాష్ట్రమూ తన ప్రాంతంలో వున్న అంగబలాన్ని గూర్చి పరిశీలించాలని, అందుకోసం, ప్రతిరాష్ట్రము ఒకటి, రెండు కేంద్రాలను గూడా నెలకొల్పాలని, అప్పుడు అన్నిరాష్ట్రాలకు సంబంధించి ఒక విధానాన్ని తయారుచెయ్యడం సాధ్యం అవుతుందని కేంద్ర ప్రభుత్వం ఉత్తర ప్రాంతీయమండలికి ఒక ఉత్తరాన్ని వ్రాసింది దీన్ని బాగు తమ ప్రథమ సమావేశంలో చర్చించారు

కేంద్ర ప్రభుత్వం వ్రాసిన ఉత్తరంలో ఈఅంగబల వ్యవహారాన్ని గురించిన కొన్ని సూచనలు ఇల్లా వున్నాయి ప్రతిమండలంలోనువున్న సాయుధ పోలీసులాన్ని సమీకరించడంగురించిదేకూ ఆలోచించాలి ప్రతి రాష్ట్రంలో ఏదోఒక చోటో ఇటు వంటిబలం వుంటూ నేవుంది ఇందులో కొందరు ఎనిచేయడం, కొందరు అవసరకార్యాలకోసం అని వూరికేకూర్చోడం జరుగుతోంది.

సాంకేతిక జ్ఞానవిషయంలో, వృత్తి విజ్ఞాన విషయంలో కొరత కొరవడివుంది ఈ కొరతను ప్రతి రాష్ట్రము తీర్చుకోవాలి అందుకుగాను, అన్ని రాష్ట్రాలకు పనికివచ్చే విధంగా, సాంకేతికజ్ఞానం కలవారిని, వృత్తి విద్యానైపుణ్యం గలవారిని సమీకరించి, అన్ని రాష్ట్రాలవారు వారిసేవను పొందేందుకు వీలుగా, ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం బాగుంటుంది రాష్ట్రాల పరస్పరం ఈ విధంగాలను మార్చుకుంటూ వుండవచ్చు వారిసేవను అనుభవించవచ్చు

దేశంలో వున్న అంగబలాన్ని సవ్యంగా వినియోగించు కోవడం అన్నది ఇప్పుడు సమస్యగావుంది ఈ విషయాన్ని గూర్చి ప్రాంతీయ మండలులు ఆలోచించి, అన్ని రాష్ట్రాలకు లాభదాయకంగా వుండే విధానాన్ని ఒకదాన్ని నిర్ణయించడం మంచిది ఈ అంగబలాన్ని సమిష్టిగా సహకార పద్ధతిని అన్ని రాష్ట్రాలు వినియోగించు కోవడాన్ని గూర్చి గూడా ఆలోచించాలి.

కేరళ పార్క్ లివర్ ఫ్యాక్టరీ

కార్మికులకు రోజు చెంచా సూనె సప్లై

కళ్లికోట, ఏప్రిల్ 28 కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె పి గోపాలన్ కన్నూరు నుండి ఇవ్వాళ ఇక్కడికి వచ్చి కేరళ బ్బుల ఫాక్టరీని, పార్క్ లివరు సూనె ఫాక్టరీ, వృత్తివిద్యా సంస్థను, కేలూరులోని పీచు పరిశ్రమ శిక్షణాలయాన్ని చూశారు

ప్రతి కార్మికుడు ప్రతినిధులతో గిరాకీ వుంటే బబ్బుల ఫాక్టరీలో వుత్పత్తిని పెంచవచ్చని చెప్పి కొన్ని నోట్ల బబ్బుల విక్రయానికి అదనపు ఏజన్సీలు ఇవ్వవచ్చని సూచించారు

కేరళనుండి వేరైపోయిన కొన్ని కేంద్రాలు లివరు ధరను పెంచారని ఆ విషయమై తమిళనాడు, ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాలతో సంప్రదించమని కోరారని మంత్రి చెప్పారు.

కర్మాగారంలో పనిచేసే కార్మికులకు ఫలహారశాలద్వారా రోజూ ఒక చెంచాడు పార్క్ లివరు సూనె ఇవ్వాలని మంత్రి వుత్తర్వు చేశారు ఆ వుత్తర్వు ఇవ్వాళే మండే అమల్లో సూడా పెట్టారు.

సమాజసేవలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు శిక్షణ

అన్నిరాష్ట్రాలలో శిబిరాలు ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

19 7 ఏప్రిల్, మే నెలల్లో జాతీయ విద్యార్థి సైన్యంలోని 15000 మంది విద్యార్థులకు 400 మంది ఉపాధ్యాయులకు, సమాజ సేవా కార్యక్రమంలో శిక్షణ ఇస్తారు ఇందుకుగాను అన్ని రాష్ట్రాలలోను శిబిరాలు ఏర్పాటవుతున్నాయి

బొంబాయి, బిహారు, పశ్చిమ బెంగాలు, మద్రాసు, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్ర, రాజస్థాన్, కేరళ, మైసూరు ఢిల్లీలలో ఇప్పుడు ఇట్టి శిబిరాలు వున్నాయి ఆంధ్ర మైసూరు, మధ్య ప్రదేశాలలో స్త్రీలకు శిక్షణ ఇచ్చే కేంద్రాలను గూడా పెడుతున్నారు. వీటిల్లో వీరికి కుట్టడం ఆరోగ్యము, గృహ కృత్యాలలో శిక్షణ ఇస్తారు గ్రామాలలో విద్యావ్యాప్త కార్యక్రమంలో గూడా వీరిని శిక్షిస్తారు

కేంద్రాలలోకల్లా పెద్ద కేంద్రాన్ని బీహార్‌లో కొనసాగించి సమాజ వికాస ప్రాంతాలలో పనిచేస్తున్నారు ఇందులో 3600 మందికి శిక్షణ ఇస్తారు 15 రోజులపాటు వీరు ఇక్కడ అడవులను నాటడం అనే కార్యక్రమంలో పాల్గొంటారు బొంబాయిలో వాసిక్ సమాజ వికాస కేంద్ర ప్రాంతంలో 8 వేలమంది విద్యార్థుల చేత కాల్వను త్రవ్వించారు ఉత్తర ప్రదేశ్ లోగూడా దాయ్‌వాలా దగర ఒక కాల్వను ఈ విద్యార్థి సైన్యం చేత త్రవ్విస్తారు ఢిల్లీలో అంధేరీబాగ్ ప్రాంతంలో రోడ్డు వేయిస్తారు

సమితి న్యాయసంఘ ఉపాధ్యక్షత

కోలంబో, ఏప్రిల్ 28 విశ్వరాజ్య సమితి అంతర్జాతీయ న్యాయశాస్త్రవివరణ సంఘానికి కెకొస్లావాక్ ప్రతినిధి డాక్టర్ అధ్యక్షులుగానూ, భారతి ప్రతినిధి శ్రీ రాధాబినోద పాల్ ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు

21 మంది సభ్యులు కల ఈ సంఘం కేపటినుంచి రాయబారులద్వారా వ్యవహార నిర్వహణ, పరిష్కార విధానాలు, అంతర్జాతీయ సంధులలో న్యాయ శాస్త్రం, రాజ్యలబాధ్యతలు మొదలైన అంశాలను పరిశీలిస్తుంది

కేరళలో విద్యా విధానం

సమూలంగా మార్చడం ప్రభుత్వ సంకల్పంగాదు

కళ్లికోట, ఏప్రిల్ 28: ప్రస్తుతం అమల్లోవున్న విద్యావిధానమును సమూలంగా మార్చాలని ప్రభుత్వం ఉద్దేశించటంలేదని కేరళ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ జోసెఫ్ ముండస్సేరి ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు ప్రస్తుత విధానము, ఆధార (బేసిక్) విద్యావిధానములలో గల మంచిని సమన్వయంచేసి రాష్ట్రంలో ఆధార విద్యను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తూవున్నట్లుగా గూడా విద్యామంత్రి తెలిపారు

కొత్త పాఠశాలలను స్థాపించి, కళాశాల విద్యను వ్యాపింప చేయటానికి ప్రభుత్వానికి ఒక విశిష్ట కార్యక్రమం వుందనీ, ప్రాథమిక విద్యకు బాధ్యత సంతమూ ప్రభుత్వమే వహించే విషయం ఆలోచనలో వుందనీ విద్యామంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు తిరువాన్కూరు విశ్వవిద్యాలయమును కేరళ విశ్వవిద్యాలయంగా మార్చాలనివుందనీ తగినంతమంది విద్యార్థులుంటే ఏ భాషలో నైనా విద్యాలో నకు ఏర్పాట్లు కలిగిస్తామనీ, కాసర్‌గోడ్‌లోని మళయాళ విద్యార్థులకు వారి ప్రాంతీయ భాషలోనే బోధన జరుగుతుందని విద్యామంత్రి అన్నారు

నిమ్నజాతులవారికి గృహాలు

తెలంగాణలో రు 80 వేల ఖర్చుతో నిర్మాణం

వరంగల్లు, ఏప్రిల్ 24 తెలంగాణలో షెడ్యూల్డ్‌తరగతులవారికి గాను 1957 58 లో గృహాలు నిర్మించడానికి రాష్ట్రప్రభుత్వం 80,000 రూపాయలు కేటాయించినదని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ డి సంజీవయ్య ఇక్కడ ప్రకటించారు జిల్లా కాయిత్రి హ్యాణసంఘ మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్య పైవిధంగా చెప్పారు

ప్రభుత్వం కేటాయించిన మొత్తం కనుక పడిన జాతులవారికి గృహాలు నిర్మించడానికి చాలదని, సాధ్యమైనంతవరకు అధికంగా కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, స్థానిక పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి హయగ్రీవాచారి హరిజనులు తమకు లభించిన ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు స్వ వి

టిక్కెట్టులేని ప్రయాణీకులకు జరిమానా

కాకినాడ, ఏప్రిల్ 22 టిక్కెట్లు లేకుండా రైలు ప్రయాణాలు సాగిస్తున్నవారిని అకస్మాత్తుగా మైనముందులు రైళ్లలో అగ్రశ్రేణిలో వున్నవారిని మొత్తం 20 మందిని పోలీసులు హెడ్ కానిస్టేబుల్ శ్రీ పి వి సుబ్బారావు పట్టుకుని జడ్ మేజస్ట్రేట్ ముందు హాజరు పరిచారు

జడ్ మేజస్ట్రేట్ వారందరికి రు 8 చొప్పున జరిమానా విధించి రైలు ఖర్చులుకూడా కట్టవలసిందని ఉత్తరువు చేశారు. (స్వ వి)

భారతదేశానికి రష్యన్ శాస్త్రజ్ఞులు

పారిస్, ఏప్రిల్ 23 బొంబాయి పని పోవై అనేచోట ఉన్నత సాంకేతిక శిక్షణాలయ స్థాపనలో భారత ప్రభుత్వానికి తోడ్పడుతున్న సమితి విద్యా సాంస్కృతిక సంస్థతి పునరుద్ధరణ రష్యన్ నిపుణులకూడా ఈ నెల భారతదేశం వెళుతున్నారు.

వీరు రష్యాలో నవోచెర్కాస్క్ బహుళ సాంకేతిక విద్యాలయంలో రసాయన సాంకేతిక విభాగానికి ప్రధాన అధ్యాపకులైన ప్రొఫెసర్ ఆంత్రోపోవ్, అదే విద్యాలయంలో ఉన్న చలన శాస్త్ర ప్రధానాధ్యాపకులైన ప్రొఫెసర్ యూరిసెకీచుక్ బహుళ సాంకేతిక విద్యాలయంలో విద్యుత్కరణ శాస్త్ర సహాయాధ్యాపకులుగా ఉన్న ప్రొఫెసర్ విస్నిరెవస్కీ

సమితి సైనికులపై ఇజ్రేలీల కాల్పులు

న్యూయార్క్, ఏప్రిల్ 24 గాజా - ఇజ్రేలీ రిహర్దులలోనుంచి ఇజ్రేలీలు కొందరు సోమవారం రాత్రి సమితి సైన్యానికిచెందిన స్వీడిష్ గస్తీదళంపైతుపాకులు కాల్చారనీ, స్వీడిష్ సైనికులు తిరిగి తుపాకులు కాల్చారనీ సమితి సైన్యాధిపతి జనరల్ బర్న్స్ కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు విజ్ఞప్తి చేశారు

సమితి సైన్యానికి అవుతున్న ఖర్చులను గురించి నిన్న శ్రీ హామర్‌షెల్డ్ సమితి సైనిక సలహాదారంతో సంప్రదించారు

డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్ర అండ్ నైజాం శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్. పీడెడ్: భాస్కర్ పిక్చర్స్.